

0933520440
09305978486
09794359502

PRAYAG TEERTH PUROHIT
KRISHNA SHASTRI
AND HIS SON
ORGD : BY BHAIYAN SHASTRI (BABU GARU)
32, Daragani Near Police station PRAYAGARAJ.
GANGARAM PRABHAULALJI & SONS



VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com


# విశాఖ సమాచారమ్


Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.



RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 07 విశాఖపట్నం, 05 అక్టోబరు 2023 గురువారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00


## పరిశ్రమల స్థాపనతో ప్రజలకు ఉపాధి




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** పరిశ్రమల స్థాపనతో నిరుద్యోగులకు, యువతకు ఉపాధి కలుగుతుందని జిల్లా కలెక్టర్ డా ఎ మల్లికార్జున పేర్కొన్నారు. బుధవారం ఉదయం భీమిలి నియోజకవర్గంలో నిర్మించనున్న ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లకు ముఖ్యమంత్రి శంఖుస్తాపన చేసే కార్యక్రమానికి ఏర్పాట్లపై భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావుతో కలిసి పర్యవేక్షించారు.

బుధవారం తాడేపల్లి ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుండి రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాలలో మొత్తం రూ. 2958.69 కోట్లతో ఏర్పాటు చేయనున్న ఏడు పరిశ్రమల యూనిట్లు, 6 ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు మరియు 13 సెకండరీ మిల్లెట్స్ ప్రాసెసింగ్ యూనిట్స్ కు వర్చువల్ గా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రారంభోత్సవం మరియు భూమి పూజ చేసారు. ఇందులో భాగంగా విశాఖ జిల్లాకు సంబంధించి పద్మనాభం మండలం కృష్ణాపురం గ్రామంలో రూ.4.46 కోట్ల ఖర్చుతో ఏర్పాటు చేయనున్న సెకండరీ మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిటుకు, రూ.52 కోట్లతో మద్ది గ్రామంలో ఓరిల్ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమకు రాష్ట్ర ముఖ్యమంత్రి

(మిగతా 2లో)

## ఏయూ రిజిస్ట్రార్‌గా ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్‌కి అదనపు బాధ్యతలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చైర్,నేషనల్ చైర్ ప్రొఫెసర్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ ఆంధ్రవిశ్వవిద్యాలయం రిజిస్ట్రార్‌గా అదనపు బాధ్యతలను చేపట్టారు. గురువారం ఉదయం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి నుంచి నియామక ఉత్తర్వులను స్వీకరించారు. కార్యక్రమంలో పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ పాల్గొన్నారు. అనంతరం ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ రిజిస్ట్రార్‌గా అదనపు బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆచార్య స్టీఫెన్‌ను ఏయూ పాలక మండలి సభ్యులు, ప్రిన్సిపాల్స్, విభాగాధిపతులు, ఆచార్యులు అభినందించారు.

ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ ప్రస్తుతం ఏయూలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చైర్ నేషనల్ చైర్ ప్రొఫెసర్‌గా, ఏయూ ట్రాన్స్ డిసిప్లీనరీ హబ్ డీన్‌గా బాధ్యతలను నిర్వహిస్తున్నారు. ఆయన 21 సంవత్సరాల సుదీర్ఘ బోధన అనుభవనాన్ని కలిగి ఉన్నారు. పది సంవత్సరాలుగా పరిపాలనా సంబంధమైన పదవులను నిర్వహించారు. ఏయూ పాలక మండలి సభ్యునిగా గతంలో పనిచేసారు. నగరంలోని ఒక

(మిగతా 2లో)

## పవన్ కల్యాణ్‌కు నోటీసులు జారీ

పవన్ కల్యాణ్ వారాహి యాత్రకు ముందే పెడనలో రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. పవన్ కల్యాణ్‌కు కృష్ణా జిల్లా పోలీసుల నోటీసులు జారీ చేశారు. వారాహి యాత్రపై రాళ్ల దాడికి ప్లాన్ చేశారంటూ పవన్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణించారు పోలీసులు. ఆరోపణలకు సాక్ష్యాలు చూపించాలంటూ పవన్‌కు నోటీసులు జారీ చేశారు పోలీసులు. మంగళవారం నాడు మీడియాతో మాట్లాడిన పవన్ కల్యాణ్.. వారాహి యాత్ర సందర్భంగా పెడనలో అల్లర్లకు వైసీపీ కుట్ర చేస్తోందంటూ ఆరోపించారు. ఈ ఆరోపణలకు వైసీపీ నేత, మంత్రి జోగి రమేష్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. పవన్ వ్యాఖ్యలపై ఫైర్ అయ్యారాయన. అల్లర్లు జరుగుతాయని ఆందోళన వ్యక్తం చేసిన పవన్.. తనతో వస్తే దగరుండి తీసుకెళ్తానని అన్నారు. ఇలా వైసీపీ, జనసేన నేతల

(మిగతా 2లో)



## పదవీ విరమణ చేసిన హెూంగార్డుకు ఎస్పీచే ఆర్థిక సహాయం

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** సబ్బవరం పిఎస్ లో ట్రాఫిక్ హెూంగార్డు గా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ చేసిన కె.కోటేశ్వరరావు హెచ్.జి. నెం.148 కు లిఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో విధులు నిర్వహిస్తున్న హెూంగార్డులు ఒక రోజు వేతనం రూ.3,86,950/- చెక్ ను తన కార్యాలయంలో జిల్లా ఎస్పీ శ్రీ కె.వి.మురళీకృష్ణ ఐపీఎస్., ఆర్థిక సహాయాన్ని అందజేశారు.లి

జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అనకాపల్లి మరియు సబ్బవరం పి.ఎస్ లలో ట్రాఫిక్ విధులు నిర్వహిస్తూ కష్టపడి పనిచేసి, ప్రజల ప్రశంసలు పొంది, పోలీసు శాఖ కు మెరుగైన సేవలు అందించాడని ఈ సందర్భంగా హెూంగార్డు కోటేశ్వరరావును అభినందించారు.

ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో పనిచేస్తున్న హెూంగార్డు ఎవరైనా విధి నిర్వహణలో మరణించిన లేదా పదవీ విరమణ పొందిన వారికి ఆర్థికంగా ఆదుకునేందుకు అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లా లలో పనిచేస్తున్న హెూంగార్డులు అందరూ స్వచ్ఛందంగా వారికి వచ్చే ఒక రోజు వేతనం ను ఆర్థిక సహాయంగా అందచేస్తారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) బి.విజయ భాస్కర్, జిల్లా పోలీసు కార్యాలయం పరిపాలనధికారి బి.శారద, సీనియర్ అసిస్టెంట్ డి.భవాని పాల్గొన్నారు.

## భారత క్రీడాకారులకు ప్రధాని మోదీ అభినందనలు



చైనాలోని హాంగ్‌జౌ వేదికగా జరుగుతున్న ఆసియా క్రీడల్లో భారత ప్లేయర్లు రాణిస్తున్నారు. సెప్టెంబర్ 23 నుంచి జరుగుతున్న ఈ క్రీడల్లో భారత ప్లేయర్లు ఇప్పటికే 16 గోల్డ్, 26 సిల్వర్, 31 బ్రాంజ్ మెడల్స్ గెలుచుకున్నారు. అక్టోబర్ 8 వరకు జరిగే ఆసియా క్రీడల్లో మన ప్లేయర్లు మరిన్ని మెడల్స్ గెలిచే అవకాశం ఉంది. అయితే ఆసియా క్రీడల్లో భారత్ ఇన్ని మెడల్స్ గెలవడం ఇదే మొదటి సారి కావడం విశేషం. చివరిసారిగా భారత్ 2018 ఆసియా క్రీడల్లో 70 మెడల్స్ గెలుచుకుంది. ఇందులో 16 గోల్డ్, 23 సిల్వర్, 31 బ్రాంజ్ ఉన్నాయి. ఇలా గత రికార్డులను బ్రేక్ చేసి 70 ప్లస్ మెడల్స్‌ని భారత ప్లేయర్లు గెలిచిన సందర్భంగా క్రీడాకారులను అభినందిస్తూ ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. 'ఆసియా క్రీడల్లో భారత్ ముందెన్నడూ లేనివిధంగా ప్రకాశిస్తోంది. భారత్ సాధించిన 71 పతకాలు మన అథ్లెట్ల అసమానమైన అంకితభావం, క్రీడా స్ఫూర్తికి నిదర్శనం. ఇది భారత్‌కి అత్యుత్తమ మెడల్స్ గణాంకాలు. భారత్ గెలిచిన ప్రతి పతకం మన అథ్లెట్ల కృషి, అభిరుచి గురించి చాటిచెబుతోంది. ఇది యావత్ దేశం గర్వించదగ్గ క్షణం. భారత క్రీడాకారులకు అభినందనలు' అంటూ ప్రధాని మోదీ తెలిపారు.

అలాగే అంతకముందు ఆసియా క్రీడల్లో అర్చరీలో గోల్డ్ మెడల్స్ సాధించిన భారత ఆర్చర్లు ఓజాస్ డియోటాలే, జ్యోతి సురేఖ వెన్నమ్ జోడిని కూడా ప్రధాని మోదీ అభినందిస్తూ ట్వీట్ చేశారు. భారత ఆర్చర్ల అసాధారణ నైపుణ్యం, ఖచ్చితత్వం, కృషి కారణంగానే ఇలాంటి గొప్ప ఫలితం సాధ్యమైందని పేర్కొన్నారు.

## జగదాంబ కూడలి అభివృద్ధి పనులకు నగర మేయర్ శంకుస్థాపన



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నగర సుందరీకరణలో భాగంగా కూడళ్ళ అభివృద్ధి చేస్తున్నట్లు నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. బుధవారం ఆమె నాలుగవ జోన్ పరిధిలోని జగదాంబ కూడలి అభివృద్ధి పనులకు పార్లమెంటు సభ్యులు ఎం.వి.వి.సత్యనారాయణ, దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ తో కలిసి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ నగర సుందరీకరణలో భాగంగా కూడళ్లను అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. జగదంబ కూడలితోపాటు క్లాక్ టవర్ నిర్మాణానికి స్మార్ట్ సిటీ నిధులతో 2.3 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి విశాఖ నగర అభివృద్ధికి అనేక చర్యలు చేపట్టారని తెలిపారు. నగరంలో రద్దీ దృశ్య జంక్షన్ల అభివృద్ధితోపాటు రోడ్ల విస్తరణ పనులు చేపట్టడం జరుగుతుందని, అందులో భాగంగా జగదాంబ నుండి పాత పోస్ట్ ఆఫీస్ వరకు రోడ్డు విస్తరణ పనులను చేపట్టామన్నారు.

తదుపరి పార్లమెంటు సభ్యులు మాట్లాడుతూ విశాఖ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నిధులతో పాటు కేంద్ర నిధులతో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. సుందర విశాఖ నగరాన్ని మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టి ఆ దిశగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు.

అనంతరం దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి

(మిగతా 2లో)

## కాలం విలువ తెలిస్తేనే మనిషికి మనుగడ

టి. శిరీష,
(విశాఖ సమాచారమ్)

ఆచార్య అజిత్ కుమార్ జీ. ఈ పేరు ఈవేళ విద్యార్థి రంగంలో, యువతరంగంలో వినగానే ఉత్సాహం కలిగే గొప్ప ఆసక్తి కలిగించే తరంగం. గడచిన వారం రోజులుగా విశాఖ జిల్లాలోని వివిధ కళాశాలలలో యువతకు దిశా నిర్దేశం చేసిన ఆచార్య అజిత్ కుమార్ జీ 70 ఏళ్ల నిత్య యవ్వనుడు. ఉత్సాహం తొణికిసలాడే ముఖారవిందంలో ఎంతో ప్రతిభావంతమైన భావం ప్రస్ఫుటమవుతూ ఉంటుంది. ఆయన గళం నుండి వెలువడే ప్రతీ మాటా విన్నవారి చెవుల్లో మారుమ్రోగుతూనే ఉంటుంది. ఆ మాట మెదడుపై చూపించే ప్రభావం చాలాసేపే ఉంటుంది. భావార్థం మెదడును గంటల కొద్దీ ఆలోచింపచేస్తూ తనను తాను పరిశీలించుకునే స్థాయికి, ఆపై దిశా నిర్దేశంతో కూడిన తదుపరి అడుగులకు ఆద్యమవుతుంది. ఆలోచించడం ఇష్టం లేక కేవలం వినోదానికే ప్రాధాన్యతనిచ్చే నేటి యువతరం, విద్యార్థులు, మహిళలు, టీవీ మరియు సోషల్ మీడియాకు అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నారు. మెళుకువగా ఉండే సమయంలో అధిక భాగం టీవీ సీరియళ్లకో లేదా మొబైల్ వినోదానికో కేటాయిస్తున్నారు. విద్యార్థులు, మధ్యతరగతి వయస్సువారు మొబైల్‌లో ఆటలకు, జూదానికి అలవాటుపడిపోతున్నారు. ఇటువంటివారు ఒక్కసారి ఆచార్య అజిత్‌కుమార్ గారి మాటలు వింటే తప్పకుండా తమ బాటను మార్చుకొని కాలం విలువ, జీవితం విలువ తెలుసుకుంటారు.

"భగవంతుడు అనుక్షణం నీ వెంటే ఉంటాడు. నీకు ఆయనపై నమ్మకం ఉంటే ఆయన నిన్ను గమనిస్తూ ఉంటాడు. నువ్వు చేసే ఏ పనికీ ఆయన అడ్డు చెప్పడు. అది మంచి అయితే ఆయన సంతోషిస్తాడు. చెడు అయితే ఆయన నిశ్చలంగా గమనిస్తాడు. నువ్వు చేసిన చెడు పని యొక్క ఫలితం నీకు శిక్షగా మారినప్పుడు కూడా నీకు ఆయన తోడుగానే ఉంటాడు. ఏకాంతంలో నువ్వు ఆయనతో మాట్లాడడానికి ప్రయత్నిస్తే తప్పకుండా ఆయన నీతో ఏదో విధంగా చర్చిస్తాడు. నీ తప్పు తెలుసుకొని క్షమాపణ వేడిన మరుక్షణం నీకు ఉత్తమ మార్గాన్ని సూచిస్తాడు. కాలం విలువ తెలుసుకున్న ప్రతీ వ్యక్తి తన బాధ్యతలకు ప్రాధాన్యతనిస్తాడు."



ఇలాంటి దివ్య సందేశాలు ఒకటికి మించి మరొకటి ఆయనచే భగవంతుడు పలికిస్తున్నాడని, సమాజాన్ని మేల్కొల్పడమే ధ్యేయంగా ఆయన ప్రసంగాలు మన అంతరంగాలలో ప్రతిధ్వనిస్తూ మనలను కార్యోన్ముఖులను చేస్తాయని ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉప కులపతి ప్రసాద్‌రెడ్డి తన అనుభూతిగా చెబుతున్నారు. ఇక ప్రఖ్యాత వైద్య ప్రముఖులు డాక్టర్ కె.వి.జి.ఎస్.మూర్తి మాటలలో అయితే ఆచార్య అజిత్ కుమార్ గారు యువతరానికి బహుమతిగా భగవంతుడు పంపిన ప్రవక్తగా అభివర్ణిస్తారు. సోషల్ మీడియా ద్వారా వారి ప్రసంగాలకు లక్షలాది మంది ఆకర్షితులవుతున్నారు. వారితో వివిధ రకాలుగా చర్చించడానికి ఆయన ఎప్పుడూ సంసిద్ధులే. నిరంతర మేధో మథనంలో ఆయన సూచనలు, ఆలోచనలు, అభివర్ణనలు నిత్యనూతనంగా విరాజిల్లుతూ ఉంటాయి.

సౌభాగ్యక్రియ అనే ప్రక్రియ ద్వారా అనేక మంది ఆయన వద్ద తమ మానసిక క్షోభను అంతం చేసుకొని ప్రశాంత చిత్తంతో నూతన ఆలోచనా విధానంతో వృద్ధిలోకి వస్తున్నారు. దేశవ్యాప్తంగా ఉన్న ఆయన భక్త బృందాలు ఎప్పుడెప్పుడు సౌభాగ్యక్రియలో పాల్గొందామా అని ఆసక్తిగా ఎదురుచూస్తూఉంటారు.

సనాతన ధర్మంలోని నిగూఢార్థాలను విపులంగా వివరించే ఆచార్య అజిత్ కుమార్ గారు హేతువాదులు, నాస్తికులతో సైతం చర్చించి వారి మనస్సు మార్చిన అనుభవాలు కోకొల్లలు. విశ్వధర్మ మందిరం పేరిట నడుస్తున్న వారి ఆధ్యాత్మిక కార్యక్రమాలను పీడీఎం-ఇండియా ఆన్ ది మూవ్ యూట్యూబ్ ఛానల్ ద్వారా పరిశీలించవచ్చు. indiaonthemove.org వెబ్ సైట్ ద్వారా మరిన్ని వివరాలు తెలుసుకోవచ్చు.

## పారిశుద్ధ్య నిర్వహణపై కమిషనర్ సీరియస్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నగరంలో పారిశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యం వహించరాదని జివిఎంసి కమిషనర్ సి.ఎం.సాయికాంత్ వర్మ ప్రజారోగ్యపు అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా 4వ జోన్ 37, 38, 39 వార్డుల పరిధిలోని రెల్లి వీధి, ఫిషింగ్ హార్బర్, పోర్టు రోడ్డు, పూర్ణ మార్కెట్ రోడ్డు తదితర ప్రాంతాలలో పర్యటించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రెల్లి నుండి దిగువరెల్లి వీధి వరకు కాలువలలో వ్యర్థాలు సరిగా తీయడం లేదని, చాలాచోట్ల చెత్త పోగులు కనిపిస్తున్నాయని, పలు ప్రాంతాలలో రోడ్లపై పారిశుధ్యం సరిగా నిర్వహించడం లేదని, వెంటనే కాలువలు రోడ్లు శుభ్రం చేసి చెత్త పోగులు ఎత్తించాలని, కాలువలు శుభ్రం చేసిన

(మిగతా 2లో)

(మొదటి పేజీ తరువాయిలు)

## పరిశ్రమల స్థాపనతో ప్రజలకు ఉపాధి

వైఎస్ జగన్మోహన్ రెడ్డి వర్చువల్‌గా భూమి పూజ గావించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా ఎ మల్లికార్జున మాట్లాడుతూ పరిశ్రమల స్థాపనతో నిరుద్యోగులకు, యువతకు ఉపాధి కలుగుతుందని పేర్కొన్నారు. పద్మనాభం మండలం, కృష్ణాపురం లో రూ.4.46 కోట్లతో సెకండరీ మిల్లెట్స్ ప్రాసెసింగ్ యూనిట్, రూ.52 కోట్లతో మద్ది లో ఓరిల్ ఫుడ్స్ పరిశ్రమ ఏర్పాటుకు ముఖ్యమంత్రి భూమి పూజ చేశారని అన్నారు. ఈ పరిశ్రమల వలన స్థానిక ప్రజలకు, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కలుగుతాయని తెలిపారు. మిల్లెట్స్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు వలన చుట్టు పక్కల రైతులకు లబ్ధి చేకూరుతుందని అన్నారు. అదేవిధంగా ఓరిల్ ఫుడ్స్ పరిశ్రమ ఏర్పాటు వలన సుమారు 400 మందికి ప్రత్యక్ష ఉపాధి అవకాశాలు కలుగుతాయని తెలిపారు.

భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లాలో ఉన్న నాలుగు రూరల్ మండలాలలో మూడు భీమిలి నియోజకవర్గంలో ఉన్నాయని అన్నారు. ఇక్కడ 90 శాతం రైతులు ఉన్నారని, వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు ఇక్కడకు రావడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఇక్కడ ఏర్పాటు చేసే మిల్లెట్స్ ప్రాసెసింగ్ యూనిట్ , ఓరిల్ ఫుడ్స్ పరిశ్రమ ఏర్పాటు వలన స్థానికులకు చాలా ప్రయోజనం కలుగుతుందని ఆయన అన్నారు. అదేవిధంగా గోరంట్లలో 25 కోట్లతో ఎక్స్పైజ్ పార్క్, కనబాం లో ఎం.ఎస్.ఎం.ఈ పార్క్ కూడా రానుందని తెలిపారు. ఇక్కడ జరుగుతున్న అన్ని అభివృద్ధి పనులకు ఎంతగానో సహకరిస్తున్న జిల్లా కలెక్టర్ గారికి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమానికి పద్మనాభ మండలం, ఎంపీడీవో కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున, భీమిలి నియోజకవర్గ శాసనసభ్యులు మొత్తంశెట్టి శ్రీనివాసరావు, ఓరిల్ ఫుడ్స్ సిఈఓ దాసరి అవినాష్ , భీమిలి ఆర్ డి ఓ భాస్కర్ రెడ్డి, పద్మనాభం ఎంపీడీవో విజయ్ కుమార్ , ఎంపీపీ రాంబాబు, ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్, హార్టికల్చర్ అధికారులు , స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఏయూ రిజిస్ట్రార్‌గా ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్‌కి అదనపు బాధ్యతలు

ఇంజనీరింగ్ కళాశాలకు ప్రిన్సిపాల్‌గా 9 సంవత్సరాలకుపైగా సేవలు అందించారు. ఏయూలో గత 10 నెలల కాలంగా డీన్‌గా సేవలు అందిస్తుందన్నారు.

ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ కంప్యూటర్ సైన్స్-సిస్టమ్స్ ఇంజనీరింగ్‌లో పిహెచ్.డి పూర్తిచేసారు. ఆయనకు 32 పేటెంట్‌లు, కాపీరైట్‌లు కలిగి, 9 జాతీయ, అంతర్జాతీయ గ్రాంట్స్‌ను సాధించారు. ఇప్పటి వరకు పలు జాతీయ, అతర్జాతీయ పబ్లిషర్స్‌తో11 పుస్తకాలను రచించారు. ఐఎస్‌బిఎన్ నంబరు కలిగిన నాలుగు ఎడిటెడ్ వాల్యూమ్స్‌ని, 60 కిపైగా పరిశోధనపత్రాలను ప్రచురించారు. ఇప్పటి వరకు ఆయన పర్యవేక్షణలో 8 మంది పిహెచ్‌డిలు పూర్తిచేసి డాక్టరేట్‌లు అందుకున్నారు.

ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ హార్వర్డ్, ఎంఐటి, న్యూయార్క్ వర్సిటీ, యూనివర్సిటీ ఆఫ పెన్సిల్వేనియా, యూనివర్సిటీ ఆఫ కనిక్టిక్ట్, స్టాన్‌ఫర్డ్, మూనిల్ యూనివర్సిటీ, లండన్ మెట్రోపాలిటన్ యూనివర్సిటీలను సందర్శించి పలు అంశాలపై ప్రసంగించారు. ఇప్పటి వరకు 12 జాతీయ, అంతర్జాతీయ పురస్కారాలను స్టీఫెన్ అందుకున్నారు. ఆచార్యునిగా, పరిశోధకునిగా, పరిపాలనా దక్షునిగా, సామాజిక సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

## పవన్ కల్యాణ్‌కు నోటీసులు జారీ

మధ్య మాటల యుద్ధం నెలకొంది. మరోవైపు రెండు పార్టీల డైలాగ్ వార్‌తో పోలీసులు అప్రమత్తం అయ్యారు. 350 మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. పెడనలోని మంత్రి జోగి రమేష్ ఆఫీస్, నివాసం దగ్గర కూడా పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. పెడనలో ఇవాళ మధ్యాహ్నం నుంచే ట్రాఫింక్ ఆంక్షలు విధించారు.

## జగదాంబ కూడలి అభివృద్ధి పనులకు నగర మేయర్ శంకుస్థాపన

వై.యస్.జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో విశాఖ నగరాన్ని సుందర నగరంగా తీర్చిదిద్దడం జరుగుతుందని త్వరలోనే విశాఖ పరిపాలన రాజధాని అవుతున్న దృశ్య అందుకు తగిన విధంగా నగరాన్ని అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే బస్ బే, కూడళ్ళ అభివృద్ధి, రోడ్ల విస్తరణ పనులు చేపట్టామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఉరుకూటి నారాయణ, జోనల్ కమిషనర్ శివప్రసాద్, స్మార్ట్ సిటీ కార్యనిర్వాహక ఇంజనీరు, ఇతర జీవీఎంసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య నిర్వహణపై కమిషనర్ సీరియస్

వెంటనే ఆ ఫోటోలు కమిషనర్ కార్యాలయానికి పంపించాలని శానిటరీ ఇన్స్పెక్టర్ ని ఆదేశించారు. పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యం వహించరాదని ఏ రోజు వ్యర్థాలు అదే రోజు తొలగించి, ఆ వ్యర్థాలను డంపింగ్ యార్డ్ కి తరలించాలన్నారు.

అనంతరం పూర్ణ మార్కెట్ రోడ్డు విస్తరణ పనులను పరిశీలించి అధికారులకు తగుచూచనలు చేశారు. రోడ్ల విస్తరణ పనులు త్వరతగతిన పూర్తి చేయాలని, విద్యుత్ స్తంభాలు ఇంకా పూర్తిస్థాయిలో మార్పు చేయలేదని వాటిని వెంటనే మార్చి రోడ్డు నిర్మాణానికి ఎటువంటి ఆటంకం కలగకుండా చూడాలని పట్టణ ప్రణాళిక అధికారులను, ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.

విశాఖ సమాచారమ్
ప్రతులకు, ప్రకటనలకు
సెల్: 9393949345
8247526179

# ఆర్ఓఎఫ్ ఆర్ రైతులకు 150 రోజులు పని కల్పించండి



పాడేరు, (విశాఖ సమాచారమ్): జిల్లాలో ఉన్న 1లక్ష 10 వేల మంది ఆర్ ఓ ఎఫ్ ఆర్ రైతులకు 150 రోజుల పనిదినాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి 22మండలాల ఎంపిడిఓలు , ఉపాధి హామీ అధికారులతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జాబ్ కార్డులు జారీ, సచివాలయం సిబ్బంది హాజరు, జనన మరణ ధృపపత్రాలు జారీ, ఆధార్ శిబిరాల నిర్వహణ, ఇంటిపన్ను వసూళ్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి పనులు కల్పనలో అలసత్వం ప్రదర్శిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎంత మంది ఆర్ ఓ ఎఫ్ ఆర్ రైతులకు ఉపాది పనులు కల్పిస్తున్నారని ఎంపిడి ఓలను అడిగి తెలుసు కున్నారు. పెద్ద ఎత్తున పనులు గుర్తించి ప్రతిపాదనలు పంపిస్తే పరిపాలనా పరమైన ఉత్తర్వులు జారీ చేస్తామని చెప్పారు. జాబ్ కార్డు కలిగిన ప్రతీ కుటుంబానికి ఉపాధి పనులు కల్పించాలని ఆదేశించారు. ఉద్యాన వన తోటలకు సంబంధించిన బిల్లులను త్వరితగతిన వెబ్‌సైట్‌లో నమోదు చేస్తే బిల్లులు విడుదలవుతాయన్నారు. బిల్లులు చెల్లింపులకు సత్వర చర్యలు చేపట్టాలని జాప్యం చేయకూడదని స్పష్టం చేసారు. ఎంపిడి ఓ లు సచివాలయం సిబ్బందితో సమావేశాలు నిర్వహించాలని సూచించారు అదేవిధంగా అంగన్వాడీ కేంద్రాలు తనిఖీచేసి గుడ్లు,పాలు , ఇతర సరుకులు నాణ్యతలు, పరిమాణాలు సిబ్బంది హాజరు పట్టీ పరిశీలించాన్నారు. ఉపాధి కూలీల ఆధార్ అధెంటికేషన్ చేయాలని స్పష్టం చేసారు. 18 వేల జనన ధృవీకరణ పత్రాలు మంజూరు చేసామని, వాటిని లబ్దిదారులకు పంపిణీ ప్రక్రియ పూర్తి చేయాలని చెప్పారు. మరో 9462 మందికి జనన దృవీకరణ పత్రాలు జారీ అవసరమైన చర్యలను పంచాయతీ సెక్రటరీలు చేపట్టాలని చెప్పారు. ఇంటి పన్నులు వసూళ్లు చేయాలని సూచించారు. అక్రమ నిర్మాణాలు జరగకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. అక్రమ నిర్మాణాలు జరిగితే విద్యుత్తు, నీటి సరఫరా చేయకూడదని అన్నారు.

ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి కొండల రావు, డివిజనల్ పంచాయతీ అధికారి పి. ఎస్.కుమార్, ఉపాధి హామీ ఎపిడి జె. గిరిబాబు, డిబిటి మేనేజర్ నరేష్ , 22 మండలాల ఎంపిడి ఓలు, ఉపాధి హామీ ఎపిడి లు, ఎపి ఓలు తదితరులు పాల్గొన్నారు.

# మంచి ఆరోగ్యానికి మితాహారమే ఔషధం



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): మంచి ఆరోగ్యానికి మితాహారం దివ్య ఔషధం అని డాక్టర్ ఎల్.ఆర్.ఎస్ గిరినాథ్ పేర్కొన్నారు.

ఉత్తరాంధ్ర సామాజిక గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం అనకాపల్లి జిల్లా ఆత్మీయ కలయిక బుధవారం ఆర్టీసి కాంప్లెక్స్ దగ్గర వివేకానంద హాల్ లోజరిగింది. ముఖ్య అతిథిలు గా డాక్టర్ ఎల్ ఆర్ గిరినాద్ (కే. జి హెచ్ ప్రొఫెసర్ గ్యాస్ట్రాలజి),డాక్టర్ విక్రమ్ (శ్రీ సూర్య గ్యాస్ట్రో & లివర్ హాస్పిటల్) పాల్గొన్నారు.

గ్యాస్ట్రిక్ ,లివర్, జాండిష్ , పేగు ఒరుపు మొదలగు వ్యాధులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా ప్రెసిడెంట్ ఆడా రి శ్రీనివాస్ , వైస్ ప్రెసిడెంట్ కోరుకొండ వీరభద్రరావు , సెక్రటరీ. ఈ ఈశ్వరరావు, జోనల్ వైస్ ప్రెసిడెంట్, డివిజన్ సెక్రటరీ అల్లక రాజు, గౌరవ సలహాదారు, కే.వి.ఎస్.ఎస్ రాజు, మారోజు సత్యనారాయణ. జోనల్ మీడియా కో.ఆర్డినేటర్ వై.వి. రమణాజీ . శ్రీనివాస్ ప్రచార కారదర్శి, న్ రాజు, ఏ .శ్రీకాంత్ అధిక సంఖ్యలో గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.

# విజన్ ఉన్న నాయకులలో చంద్రబాబుది మొదటి స్థానం



యలమంచిలి, (విశాఖ సమాచారమ్): నియోజకవర్గ కేంద్రమైన యలమంచిలిలో టీడీపీ కార్యాలయం వద్ద చంద్రబాబు నాయుడు అరెస్ట్ పై టీడీపీ మాజీ పార్లమెంటు సభ్యులు పప్పల చలపతిరావు, నియోజకవర్గ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహారదీక్షలో బుధవారం నాటికి 24వ రోజుకు చేరుకుంది. ఈ దీక్షలో జనసేన టౌన్ పార్టీ అధ్యక్షులు బొద్దపు శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడును అన్యాయంగా అరెస్ట్ చేసారని ఆయన ఎంతో గొప్ప విజన్ ఉన్న నాయకులు కనుక ఐటి విభాగాన్ని అభివృద్ధి చేయడంతో వేలాదిమందికి ఉద్యోగాలు వచ్చాయని,అలా ఉద్యోగాలు సాధించిన ఉద్యోగులు కూడా చంద్రబాబు నాయుడు అరెస్ట్ ను ఖండిస్తూ రోడ్లపై నిరసనలు తెలుపుతూ వారికి ఆయనపై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ పార్లమెంటు ఉపాధ్యక్షులు కొలకలూరి విజయబాబు,ఎలమంచిలి పట్టణ పార్టీ అధ్యక్షులు గొర్లె నానాజీ, జిల్లా కార్యవర్గ కార్యదర్శి ఆర్ఎస్ నాగేశ్వరరావు,సెక్రెటరీ ఆడారి రమణబాబు, కసిరెడ్డి ప్రసాద్, క్లస్టర్ ఇంచార్జ్ ఆడారి ఆదిమూర్తి, ఇత్తంశెట్టి నాయుడు, బొద్దపు రమణ, గల్లా నూకినాయుడు జనసేన నాయకులు బోద్ధపు శ్రీను, లాలం సోమనాయుడు, పరశురాం పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కామాక్షి అమ్మ వారి ఉత్సవ కమిటీ చైర్మన్‌గా కోటిపల్లి శ్రీను



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక గవరపాలెం నిదానం దొడ్డిలో కొలువైన శ్రీ కామాక్షమ్మ అమ్మవారి ఆలయంలో జరుగునున్న దసరా మహోత్సవాలు సందర్భంగా ఉత్సవ కమిటీ ఏర్పాటు అయింది.ఉత్సవ కమిటీ చైర్మన్గా కోటిపల్లి శ్రీనువైస్ చైర్మన్గా శోంఠ్యణ సతీష్ కోశాధికారి గా తణుకు రవి కుమార్ కన్వీనర్ గా పండూరి సత్యనారాయణ , ధవలేశ్వరపు లక్ష్మణ్ , నేళ్లిపూడి నాగేశ్వరరావు 9 మంది ఉత్సవ కమిటీసభ్యులు ఎన్నికయ్యారు.

ఉత్సవ కమిటీ చైర్మన్ కోటిపల్లి శ్రీను మాట్లాడుతూ. ప్రతి సంవత్సరం లాగే ఈ ఏడాది కూడా దసరా ఉత్సవాలు ఘనంగా జరిపిస్తామని, విశ్వబ్రాహ్మణ సంఘ పెద్దలు సహాయ సహకారాలతో దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామని ఆయన తెలియజేశారు.

# జాతీయస్థాయిలో అనకాపల్లి యోగాభ్యాసకులకు బహుమతులు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఇటీవలబెంగళూరులో జాతీయ స్థాయిలో, కర్నూలు లో రాష్ట్ర స్థాయిలోజరిగిన యోగ పోటీల్లో అనకాపల్లి, రింగ్ రోడ్డు, కోలపర్తి భవనంలో శ్రీరామచంద్ర మిషన్ హార్ట్ ఫుల్ నెస్ సెంటర్లో ఉచితంగా యోగాలో శిక్షణ పొందుతున్న. యోగా వ్యాసకులు మంచి ప్రతిభను కనబరిచి బహుమతులను కైవసం చేసుకున్నారు. జాతీయస్థాయిలో ప్రథమ బహుమతి ఎన్ ఆకర్ష, ద్వితీయ బహుమతిజి. గోవర్ధన్, ఎన్ రమేష్ , కే బావ్య, తృతీయ బహుమతులు డి.భవ్యతి ఎస్ వర్షిత్తులు గెలుపొందార రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతి శాంతి సాధించారువారికి సంస్థ తరపునకోలపర్తి జయ బాబు బహుమతులు అందజేసి సత్కరించారు.ఈ కార్యక్రమంలో యోగా గురువులైన బొద్దపు అప్పారావు, జి మంగయ్య , రంగారావు , శ్రీనివాస రావు , త్రినాధ్ పాల్గొన్నారు.

**పంచాంగం**

గురువారం 05-09-2023
శోభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం వర్షరుతువు
భాద్రపద మాసం

తిథి : బ. షష్టి ఉ. 08.42
నక్షత్రం : మృగశిర రా. 01.18
వర్జ్యం : లేదు

# బీవీకే విద్యార్థుల ప్రతిభ



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): స్థానిక ద్వారకానగర్ లో గల భారతీయ విద్యా కేంద్రం : అనుబంధ సంస్థ అయిన శ్రీకృష్ణ విద్యామందిర్ విద్యార్థులు గణిత విజ్ఞాన 7 న మేళాలో ఘనవిజయం సాధించారు. ప్రతి సంవత్సరం పాఠశాలస్థాయిలో నగరస్థాయిలో, జిల్లా స్థాయిలో పోటీలు రాష్ట్ర స్థాయిలో విజయం సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు . విద్యార్థులు గణిత P.P.T, గణిత క్విజ్, గణిత మోడల్స్, సైన్సు P.P.T, సైన్సు మోడల్స్, సైన్స్ క్విజ్, అంతేకాక సంస్కృతీ బోధ పరియోజనలో భాగంగా జానపద నృత్యము, తాత్కాలిక భాషణమునందు జరిగిన నాలుగు స్థాయిలలో విజయం సాధించి, జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక - య్యారు. ఘనవిజయం సాధించి పాఠశాలకు మంచి గుర్తింపు తెచ్చిన విద్యార్థులకు, వారిని ప్రోత్సహించిన ఉపాధ్యాయ బృందాన్ని పాఠశాలయాజమాన్యం, పాఠశాల ప్రధానో- ధ్యాయురాలైన శ్రీమతి వి. నర్మద ప్రశంసించా చారు. విద్యార్థులను అభినందించారు.


## రూ. 8.91 కోట్ల వ్యయంతో నిర్మించే ఆహార శుద్ధి పరిశ్రమలకు శంకుస్థాపన



పాడేరు, (విశాఖ సమాచారమ్): జిల్లాలో రూ. 8.91 కోట్ల వ్యయంతో చిరుధాన్యాల ఆహార శుద్ధి పరిశ్రమల స్థాపనకు శంకుస్థాపన చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ స్పష్టం చేసారు. రాష్ట్ర ముఖ్య మంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి వర్చువల్ విధానంలో 14 జిల్లాలో వర్చువల్‌గా 9 పరిశ్రమలకు శంకుస్థాపన,3 పరిశ్రమలకు ప్రారంభోత్సవం ఒక పరిశ్రమకు ఎం. ఓ. యు కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారాన్ని బుధవారం కలెక్టరేట్ నుండి వీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చింతపల్లి మండలంలో రూ.4.46కోట్లతోను, రంపచోడవరం మండలం ఐ. పోలవరంలో రూ.4.45 కోట్లతో చిరుధాన్యాల ఆహార శుద్ధి పరిశ్రమలకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. పరిశ్రమల నిర్మాణం పూర్తయితే వందల మందికి ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయనిఅన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన అధికారి రమేష్ కుమార్ రావు, జిల్లా వ్యవసాయాధికారి ఎస్ బి.ఎస్ నంద్ ,పలువురు ఫార్మర్ ప్రొడ్యూసర్ గ్రూపుల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పిసినికాడలో జగనన్న ఆరోగ్య సురక్ష



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి మండలం పిసినకాడ గ్రామ సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అనకాపల్లి ఎంపీపీ గొర్లి సూరిబాబు బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంకు జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బిశెట్టి వరాహ సత్యవతి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఇంటి ఆరోగ్యం సర్వే ఆ యొక్క డేటా అంతా సేకరించి భవిష్యత్తులో వాళ్ళకి ఏ రకంగా అనారోగ్య సమస్యలు లేకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని చెప్పారు ప్రతి పేదవానికి కూడా మెరుగైన వైద్యం సహాయం అందేలా ఈ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఎంపీపీ సూరిబాబు తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్షలో అంగన్వాడి టీచర్స్ పెట్టిన స్టాల్స్ ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో డి డి ఎం హెచ్ ఓ , ఎంపీడీవో, ఎమ్మార్వో ,ఎంఈఓ, స్పెషలిస్ట్ డాక్టర్లు, అంగన్వాడి సూపర్వైజర్లు, సంబంధిత అధికారులుగ్రామ సర్పంచ్ యల్లపు రమేష్, దాడి రాము, ఎంపీటీసీ మొల్లెటి హైమశివాజీ,దాడి రామ్ త్రినాధ్,వెలగ కోటి, దాడి ప్రసాదు, బొడ్డెడ లక్ష్మి, మల్ల నరసింగరావు,మల్ల వెంకటరావు, ,వాలంటీర్స్ ,హెల్త్ సూపర్వైజర్, సచివాలయం సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ సమాచారమ్

గురువారం 05-10-2023


## కేన్సర్ రోగుల ఆశాదీపం

టాటా హాస్పటల్‌లో కేన్సర్‌కు సంబంధించిన అత్యున్నత నిపుణులైన డాక్టర్లు 10మంది కేస్ డిస్కస్ చేసి చావు అంచుకు వెళ్లిన వారిని కూడా బ్రతికిస్తారు. ఆరోగ్య శ్రీ కార్డ్, తెల్ల రేషన్ కార్డ్ వారికి ఉచితంగా వైద్యం చేస్తారు. మిగిలినవారికి కార్పొరేట్ హాస్పటల్ లో 15 లక్షలు ఖర్చు అయితే ఇక్కడ 50 వేలు అవుతుంది. ఇక్కడ డాక్టర్లు, స్టాఫ్ అందరినీ ఆప్యాయంగా పలకరిస్తారు. హాస్పటల్ చాలా పరిశుభ్రంగా ఉంటుంది. ఇది కేన్సర్ పేషంట్లకు ప్రాణ భిక్ష పెట్టే దేవాలయం లాంటిది.

ఇది కేంద్ర ప్రభుత్వ సహకారంతో టాటా క్యాన్సర్ ఇనిస్టిట్యూట్, ముంబై వారు నిర్వహిస్తున్న కేన్సర్ హాస్పటల్.

ముంబైలో కూడా టాటా కేన్సర్ హాస్పటల్ ఉంది.అక్కడ వందలాది మంది నిపుణులైన డాక్టర్ల తో సుమారు 200 ఎకరాల విస్తీర్ణం లో కేన్సర్ హాస్పటల్ టాటా గ్రూప్ వారు నడుపుచూ లక్షలాది ప్రాణాలు నిలుపు చున్నారు.

కలుషిత ఆహారం, వాతావరణం వలన మనము తరచు మనకు తెలిసిన వారు ఎవరొకరు కేన్సర్ రోగులను చూస్తున్నాం. చాలా కార్పొరేట్ హాస్పటల్స్ దానిని ఆసరాగా చేసుకుని అరకొర వైద్యం అందించి లక్షలాది రూపాయలు వసూలు చేసి,వారి ప్రాణాలు కూడా హరింప చేస్తున్నారు.

ఈ హాస్పటల్ లో కొత్తగా వొచ్చేవారు, ఆరోగ్య శ్రీ ద్వారా చికిత్స పొందాలని అనుకుంటే కొంచెం సహనం కావాలి. మొదటి రోజే డాక్టర్ ని కలవాలి అనే ఉత్సాహం ఉండకూడదు. కొంచెం ప్రాసెస్ కి టైమ్ పడుతుంది.

డాక్టర్స్, నర్సులు, ఇంకా ఇతర స్టాఫ్ చాలా చాలా ఫ్రెండ్లీగా ఉంటున్నారు. మనకు చికిత్స కోసం అడిగే డౌట్ లను అర్థం అయ్యేలా చెప్తున్నారు.

క్యాన్సర్ పేసెంట్‌లు ఎవరైనా మీ దగ్గర్లో ఉన్నా, మీకు తెలిసిన వారైనా, మీ కుటుంబ సభ్యులు అయినా ఒకసారి ఈ ఆసుపత్రికి తీసుకొనివెళ్ళండి.

**వారి ప్రాణాలు కాపాడండి**

మిగిలిన హాస్పిటల్‌లో అంతంత మాత్రమే వైద్యం అందిస్తున్నారు. ఆరోగ్యశ్రీతో అన్నీ ఉచితంగా అని ప్రకటన లు చేసి బ్లెడ్ టెస్టులు, స్కానింగ్‌లు అంటూ డబ్బులు తీసుకుంటున్నారు

ఈ ఆసుపత్రిలో అన్నీ ఉచితంగా లభించును. ఆరోగ్య శ్రీ లేకుండా కూడా అతి తక్కువ ఫీజులతో మెరుగైన వైద్యం అందిస్తున్నారు.

ఈ ఆసుపత్రి గురించి మన ఆంధ్రప్రదేశ్‌లో తక్కువ మందికి తెలుసు. ఇదే ఆసుపత్రిని ఛత్తీస్గడ్, ఒరిస్సా రాష్టాల ప్రజలు ఎక్కువగా ఉపయోగించుకుంటున్నారు.

ఈ విషయం అందరికీ తెలిపి కాన్సర్ రోగులకు ఊపిరినివ్వండి.

## నేటి నుంచి విశాఖలో వరల్డ్ స్పేస్ వీక్ కార్యక్రమాలు ప్రారంభం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ (షార్-SHAR), భారతీయ అంతరిక్ష పరిశోధన కేంద్రం (ఇస్రో-)ల ఆధ్వర్యంలో విశాఖలోని రఘు ఇంజనీరింగ్ కళాశాల వేదికగా ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు - 2023 ని పురస్కరించుకొని నాలుగు రోజులు పాటు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. మేఘాలయ హోటల్లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో రఘు విద్యాసంస్థల చైర్మన్ కలిదిండి రఘు, షార్ శాస్త్రవేత్త, విశాఖ రీజియన్ కార్యక్రమ నిర్వహణ సబ్ కమిటీ చైర్మన్ జి.అప్పన్నలు కార్యక్రమ వివరాలు వెల్లడించారు. ప్రపంచ వ్యాప్తంగా అక్టోబర్ 4 నుండి 10 వ తేదీ వరకు అంతరిక్ష వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. 2023 సంవత్సరానికి స్పేస్ అండ్ ఎంటర్ ప్యునర్షిప్ (space and enterpuner-ship) అంశంపై కార్యక్రమాలను నిర్వహించాలని వరల్డ్ స్పేస్ వీక్ అసోసియేషన్ నిర్ణయించింది.

గురువారం ఉదయం 7 గంటలకు ప్రజల్లో అంతరిక్షంపై అవగాహన కలిగిస్తూ ఆర్కే బీచ్ నుంచి స్పేస్ వాక్ నిర్వహిస్తారు. 5 వ తేదీ ఉదయం 10 గంటలకి స్పేస్ వీక్ 2023 వేడుకలను రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమరనాథ్, SDSC - SHAR, ISRO డిప్యూటీ డైరెక్టర్ G. రమేష్ బాబు ప్రారంభిస్తారు. అదే రోజు UG, PG విద్యార్థులకు ఫొటోగ్రఫీ,క్విజ్ పోటీలు జరుగుతాయి.

6 వ తేదీన 6 నుండి 12 తరగతుల విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన పోటీలు, ఇంజనీరింగ్ విద్యార్థులకు సింపోసియం జరుగుతాయి.

7 వ తేదీ న 6 నుండి 10 వ తరగతి విద్యార్థులకు చిత్రలేఖనం, 1 నుంచి 5 వ తరగతి విద్యార్థులకు పోస్టర్ ప్రసెంటేషన్, UG, PG విద్యార్థులకు క్విజ్ ఫైనల్ రౌండ్ పోటీలు నిర్వహిస్తారు.

ఈ నెల 8 న నిర్వహించే ముగింపు వేడుకలకు DRDO naval science and meterials డైరెక్టర్ జనరల్ డా॥ వై. శ్రీనివాస రావు, జెఎన్‌టియు విజయనగరం విసి ఆచార్య కె. వెంకట సుబ్బయ్య షార్ చీఫ్ జనరల్ మేనేజర్ పి. వెంకట రెడ్డి అతిథులుగా హాజరై విజేతలకు బహుమతులను ప్రదానం చేస్తారు.



ఈ నెల 5 నుంచి 7 వ తేది వరకు రఘు కళాశాలలో నిర్వహించే స్పేస్ ఎక్సిబిషన్ ప్రత్యేక ఆకర్షణగా విద్యార్థులకు అంతరిక్షం పై ఆసక్తిని పెంచే దిశగా నిలుస్తుందన్నారు. ప్రతి రోజు ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎక్సిబిషన్‌ను తిలకించడానికి విద్యార్థులను, ప్రజలను అనుమతిస్తారు.

ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన పాఠశాలలు, కళాశాలలు విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. పాఠశాల స్థాయి నుంచి విద్యార్థుల్లో అంతరిక్ష విజ్ఞానం, పరిశోధనల పై ఆసక్తినీ పెంచే విధంగా ఈ కార్యక్రమాన్ని రూపకల్పన చేసి నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

## దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరు పాటుపడాలి

**హైదరాబాద్:** సమాజము కోసం పాటుపడుచు భారత దేశము అభివృద్ధికి ప్రతి ఒక్కరు పాటుపడాలని ఆంగ్లకన్ క్లర్జీ ఎపిస్కోపల్ అఫ్ డియోసెస్ సంస్థ ఫౌండర్, అర్చబిషప్. సిహెచ్. విజయమోహనరావు పిలుపు నిచ్చారు. హైదరాబాద్ లోని రెస్ట్ ఇన్ హోటల్‌లో ఆంగ్లకన్ క్లర్జీ ఎపిస్కోపల్ అఫ్ డియోసెస్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రెండు తెలుగు రాష్ట్రాలనుండి 40 మంది బిషపులు హాజరైయారు. ఈ సమావేశానికి ఆసంస్థ ఫౌండర్, అర్చబిషప్. సిహెచ్. విజయమోహనరావు ముఖ్య అతిథిగా హాజరై బిషప్‌లకు దిశా నిర్దేశం చేసారు. ప్రతి ఒక్కరు క్రమశిక్షణ కలిగి ఉండాలని, మణిపూర్ సంఘటనలు పునారావృతం కాకుండ తగిన చర్యలు కేంద్ర ప్రభుత్వము చర్యలు చేపట్టాలని కోరినారు.ఈ సందర్భంగా బిషప్స్‌ను అభినందించి ప్రత్సహించిన్నారు.. ఈ సమావేశం లో మణిపూర్ సందర్శించి సహాయం అందించిన డియోసెస్ సైనాడ్ ప్రెసిడెంట్ బిషప్ డిఎస్ ప్రసాద్, ఎస్. కోట గారిని, ఎం.ఎస్. దయానంద్, హైదరాబాద్, బిషప్.దుర్గం ప్రభాకర్, సూర్యాపేట, బిషప్.డా. టైటస్ నిర్మల్ కుమార్, నెల్లూరు, బిషప్. జాన్ కాంతారావు, ఖమ్మం, బిషప్. పీటర్ నాయిక్, ఆదిలాబాద్, బిషప్.జన్ను జెర్మీయా,బిషప్. సుంచు.ప్రకాష్ బిషప్.సోషల్ ఆక్టివిటీలో సమాజానికి సేవ చేసినందుకు శాలువాతో అభినందిస్తూ ప్రోత్సహించారు. మిగిలిన బిషప్ లందరిని అభినందించారు.ఈ సందర్భంగా రెండు రాష్ట్రాలలో ఏసిఇ - డియోసెస్ రాష్ట్ర కమిటీలను నియమించారు.

**తెలంగాణ రాష్ట్ర కమిటీ**

1) బిషప్.డా.ఎం.ఎస్. దయానంద్. డి వై. మోడరేటర్, హైదరాబాద్- డియోసెస్

2) బిషప్. డా. పీటర్ నాయక్, ఆదిలాబాద్ - డియోసెస్

3) బిషప్.డా.ప్రభాకర్, సూర్యాపేట- డియోసెస్.

4) బిషప్.డా.దాస్.ఎల్లం. కామారెడ్డి- డియోసెస్.

5) బిషప్. డా. అరుణ్ డేనియల్, వరంగల్ అర్బన్ - డియోసెస్.

6) బిషప్ డా. జన్ను జెర్మీయా. వరంగల్ రూరల్- డియోసెస్.

7) కె.ఆనంద్ రాజు. చెర్ల- డియోసెస్.

**ఆంధ్రాస్టేట్ కమిటీ**

1)బిషప్.డా.విజయ్ డేనియల్. అరకు- డియోసెస్. 2)బిషప్. డా. ఎన్.ఎబినేజర్, కడప- డియోసెస్. 3) బిషప్.డా.మర్రెల్లా. టైటస్ నిర్మల్ కుమార్ 4)బిషప్.డా.కె. అగస్టీన్, ఏలూరు-డయాసిస్. 5) బిట్టా.వర ప్రసాద్. విశాఖపట్నం - డయోసిడ్.

**సైనాడ్ కమిటీ సభ్యులు**




1) అధ్యక్షుడు బిషప్ డా. దేవ ప్రసాద్. 2) జనరల్ సెక్రటరీ. బిషప్.డా.డి. ప్రకాశరావు. 3) సలహాదారు. బిషప్.డా. వీర్ల.భాస్కర్ రావు.కొవ్వూరు. 4) బిషప్. డా. బి. వినయ్ భాడ్కర్. కర్నూల్. డియోసెస్. 5)బిషప్. డా. సుంచు. ప్రకాశరావు. వరంగల్- డియోసెస్

**కన్వీనర్లు కమిటీ**

1) బిషూ.డా. జి. కాంత రావు. ఖమ్మం- డియోసెస్. 2)బిషప్. డా. వెన్నా ఉదయ్ సేథ్. BCM- కొత్తగూడెం - డియోసెస్. 3) బిషప్ డాక్టర్ జాషువా అబ్రహం. హైదరాబాద్- డియోసెస్. 4) బిషప్. డాక్టర్ మహేష్ పాల్. హైదరాబాద్ ఉపోల్ - డియోసెస్. 5) బిషప్. డా. ప్రసాదరావు. అరకు- డియోసెస్ 6) బిషప్. డా. బొట్టా ఆనందం. మణుగూరు- డియోసెస్ 7) బిషప్. డా. బెనర్జీ. హైదరాబాద్ - డియోసెస్

**బోర్డు డైరెక్టర్లు & ట్రస్టీలు**

1)బిషప్. డా. ప్రవీణ్ 2) బిషప్. డా. ప్రమోద్. నియమించారు.

## చంద్రబాబు ఆరోగ్యం కోసం ఒరిస్సా లింగరాజు ఆలయంలో పూజలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** తెలుగుదేశం పార్టీ అధినేత జాతీయ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడును వైసిపి ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టి జైలుకు తరలించినందుకు నిరసనగా తెలుగుదేశం పార్టీ నాయకులు ఒడిస్సా రాష్ట్రంలో ప్రసిద్ధి చెందిన లింగరాజు టెంపుల్‌లో చంద్రబాబు నాయుడు ఆరోగ్యంగా ఉండాలని అక్రమ కేసుల నుండి కడిగిన ముత్యములా, ఉదయించే సూర్యుడిలా బయటికి రావాలని దేవాలయంలో ప్రత్యేకమైన పూజలు నిర్వహించి ప్రజాక్షేత్రంలోకి రావాలని గుడి ముందు 'సిబిఎన్ తో నేను' తెలుగుదేశం జెండాలు పట్టుకొని వైసీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా అనకాపల్లి జిల్లా టిఎన్టియుసి కార్యదర్శి బుద్ధ భువనేశ్వరరావు తెలియజేశారు. ఈ జెండాలు, ప్లకార్డులు చూసిన అక్కడ ప్రజలు విజన్ ఉన్న నాయకుడిని, ఐటీ ద్వారా ఒడిస్సా రాష్ట్రంలో అనేకమంది యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించారని, అక్కడ ప్రజలు మాతో ముచ్చటించారని, వైసిపి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇటువంటి వ్యక్తిని జైల్లో పెట్టడం ముమ్మాటికి తప్పేనని వచ్చే ఎన్నికల్లో తీవ్రంగా నష్టపోతారని అక్కడ ప్రజలు ఎక్కడకక్కడ చర్చించుకుంటున్నారని అన్నారు. దీన్ని బట్టి వచ్చే ఎన్నికల్లో వైసీపీకి గోరి కడతారని భువనేశ్వరరావు ఆశాభావం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో బుద్ధ లక్ష్మీ అప్పారావు, విల్లూరి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్సీపి జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ గరికన ధనలక్ష్మిని సన్మానించిన ఎంపీ ఎంవీవీ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విశాఖ జిల్లా కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా తాజాగా 18వ వార్డుకు చెందిన గరికిన ధనలక్ష్మి నియమితులయ్యారు. ఈ సందర్భంగా ధనలక్ష్మిని విశాఖ పార్లమెంటు సభ్యులు, తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త తన కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. జిల్లాలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయడంలో ధనలక్ష్మి పాత్ర కీలకం కావాలని ఆకాంక్షిస్తూ ఆమెకు శుభాభినందనలు తెలిపారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 18వ వార్డు ఇన్చార్జి పుక్కల ధనలక్ష్మి శంకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రమణమూర్తి, సతీష్, ఈశ్వరరావు, ఎల్లాజీ, జ్యోతి, ధనలక్ష్మి, రాంబాబు. ఆప్పాజీరావు, కాసిమ్, అప్పన్న, గోపి, అప్పలస్వామి, వెంకటపతి రాజు తదితరులు పాల్గొన్నారు.

"నేటివ్ అరకు కాఫీ"కి

## ముఖ్యమంత్రి డిజిటల్ భూమిపూజ



**అనకాపల్లి/మాడుగుల, (విశాఖ సమాచారమ్):** దేశ విదేశాలలో అరకు కాఫీకి ప్రాచుర్యం కల్పించడం ద్వారా కాఫీ రైతులకు పరిశ్రమ ద్వారా మరి కొంతమందికి ఉపాధి కల్పించేందుకు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి "నేటివ్ అరకు కాఫీ" పేరుతో కాఫీ తయారీ లఘు పరిశ్రమకు వర్చువల్ విధానంలో భూమి పూజ చేశారు.

బుధవారం మాడుగుల ఎండిఓ కార్యాలయంలో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఉపముఖ్యమంత్రి పంచాయతీ రాజ్ మంత్రి బూడి ముత్యాల నాయుడు, జిల్లా కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి తదితరులు హాజరయ్యారు. అనంతరం బూడి ముత్యాల నాయుడు మాట్లాడుతూ దేశీయ, అంతర్జాతీయ మార్కెట్‌లో నేరుగా వినియోగదారుల గడప వద్దకే అరకు కాఫీ బ్రాండ్‌ను పంపించడం ద్వారా అరకు కాఫీకి డిమాండ్ సృష్టించే లక్ష్యంతో లఘు పరిశ్రమను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. రూ. 20 కోట్లతో కోటవురట్ల మండలం కొడవటిపూడిలో ఏర్పాటు చేయబోయే ఈ పరిశ్రమ ద్వారా సుమారు వెయ్యి మంది కాఫీ రైతులు, 200 మంది కార్మికులకు ఉపాధి లభిస్తుందన్నారు. సేంద్రియ ఎరువులతో పండించిన అర్గానిక్ కాఫీ పొడరు, గింజలు ప్రాసెసింగ్ చేస్తారన్నారు. ఇదే కార్యక్రమంలో ముఖ్యమంత్రి 13 యూనిట్లను ఒక ఎం ఓ యు చేశారని చెప్పారు వీటిలో 3 యూనిట్ లను ప్రారంభించగా 9 యూనిట్లకు భూమి పూజ చేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ప్రభాకర్ రావు, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ శ్రీధర్, తాసిల్దార్ ఎం.వి.రత్నం, ఎంపీపీ వి. ధనుంజయ్, జడ్పిటిసి కిముడు రమణమ్మ, మాడుగుల సర్పంచ్ ఎడ్ల కళావతి తదితరులు పాల్గొన్నారు.

## ఫ్లెయిర్ నుండి కొత్త కలం

**ముంబయి, (విశాఖ సమాచారమ్):** భారతదేశంలో పెన్నుల విభాగంలో అతిపెద్ద ప్లేయర్ అయిన ఫ్లెయిర్ రైటింగ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ తన తాజా బ్రాండ్ ప్రచారమైన 'బాస్ ఫ్లెయిర్ ఔర్ కుచ్ నహీ'ని ప్రముఖ బాలీవుడ్ సూపర్ స్టార్ రణ్‌వీర్ సింగ్‌తో పరిచయం చేశారు. ఈ సృజనాత్మక మరియు హృదయపూర్వక ప్రచారం, రచనా కళతో అనుబంధించబడిన వెచ్చదనం మరియు వ్యామోహాన్ని మళ్లీ పునరుజ్జీవింపజేస్తూ, కాలక్రమేణా ప్రయాణంలో మిమ్మల్ని తీసుకెళ్లేందుకు రూపొందించబడింది.

వేగవంతమైన డిజిటల్ యుగంలో, సాంకేతికత తరచుగా ప్రధాన దశకు చేరుకుంటుంది, ఫ్లెయిర్ రైటింగ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ పెన్నును కాగితంపై ఉంచడానికి ఒక కలకాలం ఉండదని నమ్ముతుంది. బ్రాండ్ ఫ్లెయిర్ రైటోమీటర్ యొక్క ప్రత్యేక లక్షణాన్ని హైలైట్ చేసే మరో TVC 'లిఖ్ కే డు క్యా'ని కూడా వదిలివేసింది, రణ్‌వీర్ సింగ్‌ను అతని సంతకం హై-స్పిరిటెడ్ స్టైల్‌లో చూపించి, బ్రాండ్ ఫ్లెయిర్ రైటోమీటర్ వరకు వ్రాయగలదు - 10,000 మీటర్లు.

ఈ ప్రకటనల ద్వారా, FWIL చేతితో వ్రాసిన పదాల భావోద్వేగ శక్తిని ప్రజలకు గుర్తు చేసే లక్ష్యంతో ఉంది. ఈ ప్రచారం పాఠశాలలో ఇచ్చిపుచ్చుకున్న ప్రేమ లేఖల నుండి కుటుంబ సెలవుల నుండి పోస్ట్‌కార్డుల వరకు, మిమ్మల్ని మరొక సమయానికి తీసుకెళ్లడానికి, మధురమైన జ్ఞాపకాలను తిరిగి తీసుకురావడానికి మరియు మీ అంతర్గత కథకుడితో కనెక్ట్ కావడానికి, చేతితో రాయడంతో అనుబంధించబడిన ప్రతిష్టాత్మకమైన జ్ఞాపకాలను రేకెత్తిస్తుంది.

## బడి బయట ఉన్న పిల్లల వివరాలు సేకరించండి



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** బడి బయట ఉన్న పిల్లల పూర్తి వివరాలు సేకరించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. మండల విద్యాశాఖాధికారులు, సహాయ గిరిజన సంక్షేమాధికారులతో బుధవారం ఆయన కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. రంపచోడవరం డివిజన్ పరిధిలోని అధికారులతో వర్చువల్ విధానంలో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల భవనాలు లేని పాఠశాలలు, బడిబయట ఎంత మంది విద్యార్థులు ఉన్నారు? విద్యార్థులు ఉండి ఉపాధ్యాయులు లేని పాఠశాలలు ఎన్ని ఉన్నాయి? పూర్తి స్థాయిలో వివరాలు సేకరించి మండల అభివృద్ధి అధికారులకు ఇచ్చి వాలంటర్లతో తిరిగి పునః పరిశీలన చేయించాలని సూచించారు. మండలాల వారీగా దీర్ఘకాలంగా పాఠశాలకు విద్యార్థులు ఎందుకు రావడం లేదని ఆరా తీసారు. గ్రామ సర్పంచులతో మాట్లాడి భవనాలు లేని పాఠశాలల వివరాలు సేకరించాలన్నారు. గతంలో 10వ తరగతి తప్పిన విద్యార్థులను తిరిగి పాఠశాలలో చేర్పించాలని చెప్పారు. బడి ఈడు పిల్లలందరూ పాఠశాలలో ఉండేలా తగిన చర్యలు చేపట్టాలన్నారు. మన బడి, నాడు నేడు రెండవ విడత నిధులు సక్రమంగా ఖర్చు చేసి సంబంధిత బిల్లులను ఆన్ లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. విద్యా వాలంటీర్లు ఎంత మంది అవసరం ఉంటారో నివేదిక సమర్పించాలని సూచించారు. ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలని చెప్పారు. ఎం ఇ ఓలు ఉపాధ్యాయులకు పోన్ చేసి ఉపాధ్యాయుల హాజరుపై వివరాలు అడిగి తెలుసుకోవాలన్నారు. సర్పంచులతో మాట్లాడి భవనాలు లేని పాఠశాలలు వివరాలు సేకరించాలని చెప్పారు. ప్రభుత్వం కొత్త పాఠశాలలు మంజూరు చేసే అవకాశాలు ఉన్నాయని అన్నారు.

ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి బి.గౌరీ శంకరరావు, ఎం.ఇ.ఓలు, ఎ.టి. డబ్ల్యూ.లు తదితరులు పాల్గొన్నారు.

# శరీరానికి మేలు చేసే వంట నూనె ఇవే..!



కూరగాయలు, చిప్స్, పకోడీ, ఫాస్ట్ ఫుడ్స్ నుండి మొదలుకొని.. నాన్ వెజ్ వరకు ఎక్కువగా ఆయిల్ ఫుడ్స్ తినేది మన దేశంలోనే. ఆయిల్ ఫుడ్ వలన రక్తంలో చెడు కొలెస్ట్రాల్ పెరిగే అవకాశం ఉంది. దీని కారణంగా అధిక రక్తపోటు, గుండెపోటు, కరోనరీ ఆర్టరీ మరియు మధుమేహం వంటి వ్యాధుల బారినపడే అవకాశాలు ఉన్నాయి. నూనె పదార్థాల వల్ల శరీరంలోని రక్తంలో లో - డెన్సిటీ లిపోప్రొటీన్ యొక్క స్థాయి హై - డెన్సిటీ లిపోప్రొటీన్ కన్నా ఎక్కువగా పెరుగుతుంది. ఇది పెద్ద ప్రమాదానికి సంకేతం.

**శాచురేటెడ్ ఫ్యాట్ వల్ల చెడు కొలెస్ట్రాల్ పెరుగుతుంది**

మార్కెట్‌లో కొన్ని వంట నూనెలు తక్కువ ఫ్యాట్ కలిగి ఉండదని లేదా ఆరోగ్యకరమైన నూనె అని చెప్తుంటారు. కానీ వాటి వల్ల శరీరంలో చెడు కొలెస్ట్రాల్ పరిమాణం పెరుగుతుంది. దీనికి కారణం ఆ నూనెల్లో ఉండే శాచురేటెడ్ ఫ్యాట్ ఇది గుండె ఆరోగ్యానికి మంచిది కాదు. కావున ఆరోగ్యంగా ఉండడానికి అన్ శాచురేటెడ్ నూనెలను ఎంచుకోవడం మంచిది. వీటి వల్ల శరీరంలో లో - డెన్సిటీ లిపోప్రొటీన్‌ని తగ్గుతుంది.

**కొలెస్ట్రాల్ తగ్గించే వంట నూనెలు**

భారతదేశానికి చెందిన ప్రముఖ పోషకాహార నిపుణుడు నిఖిల్ వాట్స్ శరీర ఆరోగ్యానికి ఉపయోగపడే అన్ శాచురేటెడ్ నూనెల గురించి తెలిపారు.

1. ఆలివ్ ఆయిల్ 2. సన్‌ఫ్లవర్ ఆయిల్ 3. మొక్కజొన్న నూనె 4. తెల్ల ఆవాల నూనె 5. నట్స్ ఆయిల్

**అధిక కొలెస్ట్రాల్‌ని తగ్గించే ఇతర విధానాలు**

ఫైబర్ కలిగిన పదార్థాలని ఎక్కువగా తినాలి. జంక్ మరియు ఫాస్ట్ ఫుడ్ లాంటి వాటికి దూరంగా ఉండాలి. రోజూ వ్యాయామం మరియు హెవీ వర్కవుట్ చేయాలి. ఎక్కువగా బీటా గ్లూకాన్ కలిగిన ఆహారాలను తీసుకోవాలి. ఆల్కహాల్ అలవాటును వెంటనే మానుకోవాలి.

# నరాల నొప్పుల నుండి చిటికెలో ఉపశమనం ఇచ్చే ఇంటి ఔషధాలు



మనలో కొన్ని వ్యాధులు లేదా సమస్యలు వయస్సు లేదా ఆడ, మగ అని చూసి రావు. ఇవి ఎవరికైనా లేదా ఎప్పుడైనా కలగవచ్చు. అందులో ఒకటి నరాలు కుంచించుకు పోవటం లేదా నరాల్లో నొప్పి. శరీరంలో ఏదైనా నరం లాగబడిన లేదా నొక్కినా నొప్పి ఎక్కువగా ఉంటుంది. నిజానికి ఇలాంటి నరాల నొప్పికి ఎన్నో కారణాలు ఉంటాయి. కానీ నొప్పికి గల కారణాల గురించి ఆలోచించకుండా..నరాల నొప్పిని ఎలా తగ్గించుకోవాలనే ఉపాయాల గురించి తెలుసుకుందాం. కొన్ని ఇంటి చిట్కాలను అనుసరించి నరాల నొప్పిని త్వరితంగా తగ్గించుకోవచ్చు.

**స్నానం చేసేటప్పుడు ఇలా చేయండి!**

శరీరంలోని ఏదైనా భాగంలో నరాల నొప్పి కలిగితే, స్నానం చేసేటప్పుడు రాక్ సాల్ట్‌ను ఉపయోగించాలి. రాక్ సాల్ట్ ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది. ఉప్పులో మెగ్నీషియం ఉంటుంది కాబట్టి స్నానం చేసే సమయంలో నీటిలో రెండు కప్పుల రాక్ సాల్ట్ వేసి, నొప్పి ఉన్న ప్రదేశాన్ని అరగంట పాటు నానబెట్టి ఉంచాలి. ఇది నొప్పి పై తొందరగా ప్రభావాన్ని చూపుతుంది.

**మసాలాను వినియోగించండి**

నరాల నొప్పి నుండి ఉపశమనాన్ని పొందడానికి ఆహారంలో పసుపుని ఉపయోగించాలి. పసుపులో యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. ఈ గుణాలు నరాల నొప్పి నుండి ఉపశమనం పొందడానికి ఉపయోగపడుతుంది. ఒక గ్లాసు పాలలో 1/4 టీస్పూన్ పసుపు వేసి, అందులో చిటికెడు నల్ల మిరియాల పొడిని కూడా కరిగించాలి. తర్వాత ఈ పాలను వేడి చేసి ప్రతి వారానికి ఒకసారి త్రాగాలి. దీని ద్వారా నరాల నొప్పి నుండి ఉపశమనం లభిస్తుంది.

**యాపిల్ సైడర్ వెనిగర్ కూడా మంచి చికిత్స**

ఆపిల్ సైడర్ వెనిగర్ శరీరం యొక్క అనేక సమస్యలను తొలగించడానికి ఉపయోగించబడుతుంది. ఆ సమస్యలలో న్యూరల్జియా కూడా ఉంది. యాపిల్ సైడర్ వెనిగర్‌లో మెగ్నీషియం, ఫాస్ఫరస్, కాల్షియం మరియు పొటాషియం ఉంటాయి. ఇవి నరాల నొప్పిపై తొందరగా ప్రభావాన్ని చూపిస్తుంది.దీని కోసం, ఒక గ్లాసు వేడి నీటిలో 2-3 టేబుల్ స్పూన్ల ఆపిల్ సైడర్ వెనిగర్ వేసి.. దానితో పాటు ఒక చిన్న చెంచా తేనెను కూడా కలిపితే అది రుచిగా కూడా ఉంటుంది. దీన్ని బాగా కలిపి వారానికి రెండు సార్లు తాగడం ద్వారా నరాల నొప్పులు తగ్గుతాయి.

# వీటిని మీ డైట్ లో చేర్చుకుంటే తెల్ల జుట్టు అసలు రాదు!



40 నుండు 45 సంవత్సరాల వయస్సులో వెంట్రుకలు తెల్లబడడం పెద్ద సమస్య కాదు. కానీ, ఈ మధ్య కాలంలో వృద్ధులకు మాత్రమే కాకుండా యువతలో కూడా ఎక్కువగా తెల్ల జుట్టు వస్తోంది. నిజానికి మన జుట్టులో మెలనిన్ అనే పిగ్మెంట్ ఉంటుంది. ఇది వయస్సు పెరిగే కొలది తగ్గుతూ వస్తుంది. దీని తగ్గుదల వల్లనే జుట్టు సమస్యలు ప్రారంభం అవుతాయి. ప్రస్తుతం మనం అనుసరిస్తున్న ఆహారపు అలవాట్లు మరియు జీవన శైలి జుట్టుకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తాయి.

చిన్న వయసులో తెల్ల జుట్టు రాకుండా ఉండాలంటే కొన్ని రకాలా ఆహార పదార్థాలను మన డైట్‌లో చేర్చుకోవాలి. ముఖ్యంగా పచ్చని ఆకుకూరలు పక్కాగా మన ఆహారంలో ఉండాల్సిందే. ఇక్కడ తెలిపిన ఆకుపచ్చని ఆకుకూరలు మరియు కూరగాయలు తెల్ల జుట్టు రాకుండా చూడటమే కాకుండా ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయి.

**బ్రోకలీ :** బ్రోకలీ వలన చాలా రకాల ఆరోగ్య సమస్యలు తగ్గుతాయి. ముఖ్యంగా ఇందులో ఉండే ఫోలిక్ యాసిడ్ జుట్టు తొందరగా తెల్లబడటాన్ని నివారిస్తుంది. బ్రోకలీలో ఫోలిక్ యాసిడ్ పుష్కలంగా ఉంటుంది. అందుకోసమే మీరు అనుసరించే డైట్‌లో బ్రోకలీ తప్పకుండా ఉంటాలి.

**కరివేపాకు :** దాదాపు మనం వండుకునే వంటల్లో కరివేపాకు తప్పక ఉంటుంది. కరివేపాకులో ఫోలిక్ ఆసిడ్ మరియు ఐరన్ అధిక మొత్తంలో ఉంటాయి. కావున రోజు కరివేపాకును తింటే తెల్ల జుట్టు సహజంగా నల్లగా మారుతుంది.

**ఆకుకూరలు:** ఆకుకూరలు చాలా రకాలుగా ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తాయి. వైద్యులు కూడా చాలా మందికి పచ్చని ఆకుకూరలు డైట్ లో చేర్చుకోవాలని సలహా ఇస్తుంటారు. ఆకుకూరల్లో ఫోలిక్ ఆసిడ్ మూలకం పుష్కలంగా ఉంటుంది. దీని వలన జుట్టు తొందరగా తెల్లబడే ప్రక్రియ ఆలస్యం అవుతుంది. కావున మనం రోజు అనుసరించే డైట్‌లో పాలకూర, మెంతి మరియు కొత్తిమీర వంటివి జోడించాలి.

**ఐరన్ & కాపర్ ఆహారాలు :** జుట్టు ఆరోగ్యంగా ఉండాలంటే ఐరన్ మరియు కాపర్ మూలకాలు తప్పక అవసరం. ఐరన్ & కాపర్ మూలకాలు తగిన స్థాయిలో లేకపోవటం వలన జుట్టు త్వరగా తెల్ల బడుతుంది. ఐరన్ & కాపర్ అధికంగా ఉండే పుట్టగొడుగులు, బంగాళదుంపలు మరియు వాల్ నట్స్ వంటి వాటిని రోజు అనుసరించే డైట్‌లో చేర్చుకోవాలి.

**బ్లూ బెర్రీస్:** జుట్టు ఆరోగ్యంగా ఉండటానికి సరైన మొత్తంలో జింక్, అయోడిన్ వంటి మూలకాలు అవసరం. శరీరంలో వీటి కొరత వలన కూడా జుట్టు త్వరగా తెల్లబడుతుంది. కావున ఈ మూలకాలను అధికంగా కలిగి ఉండే బ్లూ బెర్రీస్ డైట్ లో చేర్చుకోవాలి. బ్లూ బెర్రీస్‌లో జింక్, అయోడిన్‌తో పాటు విటమిన్ బి12 కూడా పుష్కలంగా ఉంటుంది.

# కోకుమ్ ఫ్రూట్ వల్ల కలిగే లాభాలు తెలిస్తే రోజూ ఖచ్చితంగా తింటారు





కోకుమ్ ఒక ఔషధ పండుగా పరిగణించబడుతుంది. దీని శాస్త్రీయ నామం గార్సినియా ఇండికా. ఇది గోవా మరియు గుజరాత్‌లలో లభించే చాలా ప్రయోజనకరమైన పండు. దీనిని వంటలో, మసాలాగా, ఔషధంగా మరియు నూనె రూపంలో అనేక రకాలుగా ఉపయోగిస్తారు.

ఈ కోకుమ్ జ్యూస్ కూడా చాలా రుచిగా ఉంటుంది. ఇది యాపిల్‌ను పోలి ఉన్నప్పటికీ, ఇది అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంది.

**కోకుమ్ తినడం వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటి?**

**1. రోగనిరోధక శక్తిలో బలం**

కోకుమ్ తినడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. మీరు తరచుగా అనారోగ్యానికి గురవుతుంటే, మీ రోగనిరోధక శక్తి బలహీనంగా ఉందని అర్థం. కాబట్టి మీ ఆహారంలో కోకుమ్‌ను చేర్చుకోండి. కోకుమ్‌లో యాంటీ బ్యాక్టీరియల్ మరియు యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. ఇది మిమ్మల్ని వ్యాధి నుండి సురక్షితంగా ఉంచుతుంది.

**2. అతిసారంలో మేలు చేస్తుంది**

మీకు విరేచన సమస్య ఉంటే కోకుమ్ చాలా ఉపయోగకరంగా ఉంటుంది. కోకుమ్‌లో యాంటీ డయేరియా లక్షణాలు కనిపిస్తాయి. ఇది డయేరియాకు సమర్థవంతమైన చికిత్సగా చేస్తుంది. డయేరియాతో బాధపడుతున్న రోగికి కోకుమ్ పండ్ల రసాన్ని ఇవ్వండి. దీంతో డయేరియా సమస్య దూరమవుతుంది.

**3. బరువు తగ్గడంలో సహాయపడుతుంది**

మనలో చాలా మందికి బరువు పెరగడం అనే సమస్య ఉంటుంది. కోకుమ్ దీనికి ఒక పరిష్కారం. కోకుమ్ తినడం వల్ల జీవక్రియ పెరుగుతుంది. కోకుమ్‌లో కేలరీలు తక్కువగా ఉంటాయి. అందుకే కోకుమ్ తినడం బరువు తగ్గడానికి చాలా ఉపయోగపడుతుంది.

**4. రక్తంలో చక్కెర నియంత్రణ**

రక్తంలో చక్కెర స్థాయిలను సాధారణీకరించడంలో కోకుమ్ జ్యూస్ తాగడం ప్రయోజనకరంగా ఉంటుంది. అందువల్ల, కోమ్ జ్యూస్‌ను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల రక్తం శుభ్రంగా ఉంటుంది. అంతేకాకుండా ఇది గొప్ప ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది.

**5. ఆరోగ్యకరమైన గుండె కోసం కోకం**

కోకుమ్ పండు తినడం వల్ల గుండె సంబంధిత వ్యాధులు తగ్గుతాయి. నిజానికి బి-కాంప్లెక్స్ విటమిన్లు, పొటాషియం, మాంగనీస్ మరియు మెగ్నీషియం వంటి పోషకాలు కోకుమ్‌లో ఉంటాయి. ఈ కారకాలన్నీ హృదయ స్పందన రేటు మరియు రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి. ఇది స్ట్రోక్ మరియు గుండె జబ్బుల అవకాశాలను తగ్గిస్తుంది.

**6. కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి కోకం**

కోకుమ్ పండు తినడం లేదా దాని రసం తాగడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. ఎండలో ఎండబెట్టిన కోకుమ్ పండును వంటకు రుచిని జోడించడానికి ఆసియా అంతటా ఉపయోగిస్తారు. కోకుమ్ పండును నానబెట్టిన నీరు ముదురు ఊదా రంగులోకి మారుతుంది మరియు ఆహారంలో కలిపితే చాలా ఉపయోగకరంగా ఉంటుంది. కోకుమ్ ఫ్రూట్ షర్బత్ అనేది మీ మనస్సును రిఫ్రెష్ చేసే జ్యూస్ మరియు ఇది తప్పనిసరిగా త్రాగాలి.

**7. గ్యాస్ట్రిక్ అల్సర్లకు వ్యతిరేకంగా కొబ్బరి**

మారిన జీవనశైలి కారణంగా ప్రతి ఒక్కరూ ఎదుర్కొంటున్న సాధారణ వ్యాధి గ్యాస్ట్రిటిస్ లేదా గ్యాస్ట్రిటిస్. ఈ వ్యాధి సాధారణమైనదిగా మరియు చూడడానికి మరియు వినడానికి సరళంగా అనిపించినప్పటికీ, ప్రభావం మాత్రమే చాలా కలవరపెడుతుంది. కోకుమ్ పండు దీనికి మేలు చేస్తుంది.

**8. చర్మ సమస్యల నుండి ఉపశమనం**

కోకుమ్ పండును తీసుకోవడం వల్ల చర్మానికి ఎంతో మేలు జరుగుతుంది. ఇది చర్మం ముడతలు పడకుండా చేస్తుంది. కానీ వీటన్నింటికీ నివారణగా, కోకుమ్ పండు ఎలాస్టేస్ ఎంజైమ్ కార్యకలాపాలను నిరోధిస్తుంది. దీని ద్వారా మానవ శరీరం యొక్క చర్మం దాని వాస్తవికతను నిర్వహిస్తుంది. కోకుమ్ ఫ్రూట్ యాంటీఆక్సిడెంట్ గుణాలను కలిగి ఉంటుంది మరియు చర్మానికి అనేక విధాలుగా సహాయపడుతుంది. కోకుమ్ అలర్జీ మచ్చలను కూడా తొలగిస్తుంది.

**9. అనేక వ్యాధులను నివారిస్తుంది**

శరీరంలో స్థిరమైన వాపు శరీరంపై అనేక ప్రతికూల ప్రభావాలను కలిగి ఉంటుంది. ఆర్థరైటిస్, క్యాన్సర్, మధుమేహం, గుండె జబ్బులు మరియు అల్జీమర్స్ వ్యాధికి కారణమవుతుంది. కోకుమ్ పండు దాని శోథ నిరోధక లక్షణాలతో మిమ్మల్ని రక్షిస్తుంది.

**10.కోకుమ్ షర్బత్ రెసిపీ**

**కావలసినవి -**

200 గ్రా డ్రై కోకుమ్, 4 కప్పుల నీరు, 200 గ్రా చక్కెర, ½ టీస్పూన్ నల్ల ఉప్పు, 1 టీస్పూన్ ఏలకుల పొడి, 1 టీస్పూన్ జీలకర్ర పొడి, రుచికి ఉప్పు.

**పద్ధతి** - 1-2 గంటలు, డ్రై కోకుమ్‌ను 4 కప్పుల నీటిలో నానబెట్టండి. దీన్ని చక్కగా మెత్తగా చేసి వడకట్టాలి. మిగిలిన కోకుమ్‌ను పాన్‌లో వేడి చేయండి. చక్కెర, నలుపు మరియు సాధారణ ఉప్పు, జీలకర్ర పొడి, యాలకుల పొడి మరియు యాలకుల పొడిని జోడించండి. చక్కెర కరిగే వరకు 6-8 నిమిషాలు చిన్న మంట మీద వేడిచేయాలి.

తర్వాత పాన్ లో కోకుమ్ నీళ్లను వేసి మరిగించాలి. మరో ఐదు నిమిషాలు ఉడికించాలి. పాన్ ను వేడి నుండి తీసివేసి చల్లబరచండి. మిశ్రమాన్ని ఒక గాజు సీసాలో వేసి రిఫ్రిజిరేటర్‌లో నిల్వ చేయండి.

# చియా సీడ్స్ తీసుకోవడం వల్ల కలిగే లాభాలు మీకు తెలుసా?



చియా విత్తనాలు లేదా కామకస్తూరి విత్తనాలు శరీరానికి చల్లదనాన్ని, ఆరోగ్యాన్ని ఇచ్చే ఈ గింజలను సలాడ్‌లు, డ్రింక్స్‌లో కలిపి తీసుకుంటారు. కామకస్తూరి గింజలు సాధారణంగా రోడ్‌సైడ్ సలాడ్‌లు మరియు శీతల పానీయాలలో కలుపుతారు. ఈ గింజలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది మరియు జీర్ణక్రియ మరియు ఆరోగ్య మెరుగుదలకు సహాయపడుతుంది. కాబట్టి చియా విత్తనాల వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏమిటి? ఈ విత్తనాలను ఎందుకు తీసుకుంటారో తెలుసుకుందాం.

చియా విత్తనాలను తరచుగా తృణధాన్యాలుగా తింటారు. పుదీనా మొక్కల వలె, ఈ విత్తన మొక్కలు ఓవల్ ఆకారంలో ఉంటాయి. ఇది నలుపు మరియు తెలుపు రంగులను కలిగి ఉంటుంది. చిన్న పరిమాణంలో కనిపించే ఈ విత్తనాలు మన శరీరానికి చాలా మేలు చేస్తాయి.

**చియా విత్తనాలను తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు**

**1. గుండె జబ్బులు వచ్చే ప్రమాదం తక్కువ**

మీ రోజువారీ ఆహారంలో కామకస్తూరి గింజలు గుండె సంబంధిత వ్యాధులను నివారిస్తాయి. ప్రత్యేకంగా, ఇది రక్తంలో ట్రైగ్లిజరైడ్ కొలెస్ట్రాల్‌ను కరిగిస్తుంది. శరీర అవయవాల వాపు తగ్గుతుంది. హెచ్‌డిఎల్ కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. ఇది శరీరానికి మేలు చేస్తుంది.

**2. ఆరోగ్యకరమైన జుట్టు**

శరీర ఆరోగ్యమే కాకుండా మన జుట్టు ఆరోగ్యానికి కూడా ఈ గింజలు ఉపయోగపడతాయి. దీని వినియోగం వల్ల జుట్టు వేగంగా పెరుగుతుంది. జుట్టు మృదువుగా మరియు మెరిసేదిగా మారుతుంది. అలాగే జుట్టు రాలడాన్ని నివారిస్తుంది.

**3. ఎముకలలో బలం**

కామకస్తూరి గింజల్లో కాల్షియం, ప్రొటీన్, మెగ్నీషియం, ఫాస్ఫరస్ వంటి పోషకాలు మన ఎముకలను బలోపేతం చేస్తాయి. పాల ఉత్పత్తులను నివారించే వారికి కాల్షియం సహాయ పడుతుంది. ఇంకా, కామకస్తూరి గింజల్లో 92 శాతం ఫైబర్‌తో తయారు చేయబడింది. ఇది మన ప్రేగులలో ప్రయోజనకరమైన బ్యాక్టీరియాకు ఆహారంగా ఉపయోగపడుతుంది. ఇది పేగు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.

**4. నాణ్యమైన ప్రోటీన్**

చియా సీడ్స్‌లోని యాంటీఆక్సిడెంట్ల పాత్ర శరీర కణాలపై దాడి చేసే క్రిములను చంపడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. వృద్ధాప్యాన్ని కూడా నివారిస్తుంది. ఈ గింజల్లో నాణ్యమైన ప్రోటీన్లు పుష్కలంగా ఉంటాయి. కాబట్టి మనం ఎక్కువ తీసుకున్నప్పుడు మనకు ఆకలి అనిపించదు. తద్వారా అర్ధరాత్రి ఆకలి లేదా స్నాక్స్ తినాలనే కోరిక అదుపులో ఉంటుంది.

**5. పోషకాలు సమృద్ధిగా ఉంటాయి**

చియా విత్తనాలు 11 గ్రాముల ఫైబర్, 4 గ్రాముల ప్రోటీన్ మరియు 5 గ్రాముల ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలతో నిండి ఉంటాయి. ఇందులో 18 శాతం కాల్షియం, 30 శాతం మెగ్నీషియం మరియు 27 శాతం ఫాస్పరస్ కూడా ఉన్నాయి. ఇందులో 137 కేలరీలు మాత్రమే ఉన్నాయి.

**6. తక్కువ శరీర బరువు**

ప్రోటీన్ మరియు ఫైబర్ పుష్కలంగా ఉండటం వల్ల బరువు తగ్గడంలో సహాయపడుతుంది. దీన్ని తింటే కడుపు నిండిన అనుభూతి కలుగుతుంది. అలాగే కుసుమ గింజల్లాగే చియా గింజల్లోనూ ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ ఎక్కువగా ఉంటాయి. అవి శరీరానికి కూడా మేలు చేస్తాయి.

ఇది వేసవిలో మన శరీరాన్ని హైడ్రేట్‌గా మరియు చల్లగా ఉంచడంలో సహాయపడుతుంది. ఈ గింజల వినియోగం వల్ల పిత్తం తగ్గి నీటి శాతం పెరుగుతుందని ఆయుర్వేద వైద్యం చెబుతోంది.

**7. మధుమేహానికి చియా విత్తనాలు నివారణ**

చియా గింజలు ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు, ఫైబర్ మరియు మెగ్నీషియం యొక్క మంచి మూలం. ఈ పోషకాలన్నీ టైప్ 2 డయాబెటిస్ సమస్యల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. "సమతుల్య ఆహారంతో పాటు ఈ విత్తనాలను క్రమం తప్పకుండా తీసుకోవడం బరువు తగ్గడానికి సహాయపడుతుంది. బరువు తగ్గడం మధుమేహాన్ని నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇది మీ రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది" అని నిపుణులు చెప్పారు.

**చియా విత్తనాలు చర్మానికి ఎలా ఉపయోగపడతాయి?**

మీరు ఆరోగ్యకరమైన, మెరిసే మరియు ప్రకాశవంతమైన చర్మం కలిగి ఉన్నప్పుడే మీరు ఆత్మవిశ్వాసంతో ప్రపంచాన్ని జయించగలరు. ఎక్కువ మంది ప్రజలు ప్రకృతి ఆధారిత చర్మ సంరక్షణ ఉత్పత్తుల వైపు మొగ్గు చూపుతున్నారు. మీరు ఈ వర్గానికి చెందినవారైతే, మీరు సరైన మార్గంలో ఉన్నారని అర్థం. ఈ పోషకాలతో కూడిన గింజలను తీసుకోవడం వల్ల మీ చర్మానికి మేలు జరుగుతుంది. ఎందుకంటే వాటిలో అవసరమైన విటమిన్లు, కాల్షియం, మినరల్స్, యాంటీ ఆక్సిడెంట్లు, ఫైబర్ మరియు ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉంటాయి.

రోజూ కొన్ని చియా గింజలు తినడం లేదా ఇంట్లో తయారుచేసిన కామకస్తూరి సీడ్స్ ఫేస్ మాస్క్‌ని అప్లై చేయడం వల్ల చర్మ కాంతి పెరుగుతుంది. ఇది చర్మం యొక్క మెరుపును కాపాడుతుంది. అదనంగా, ఈ విత్తనాలు చర్మానికి అనేక ప్రయోజనాలను అందిస్తాయి.

**1. చర్మం హైడ్రేటెడ్**

మీకు పొడి మరియు సున్నితమైన చర్మం ఉంటే, రోజంతా మీ చర్మాన్ని తేమగా ఉంచడానికి మీరు మాయిశ్చరైజర్‌లను అప్లై చేయాలి. కానీ చియా విత్తనాలు మీ చర్మంలో సహజంగా ఈ పనిని చేయడంలో సహాయపడతాయి. కాబట్టి వీటిని తీసుకోవడం వల్ల మంచి ఫలితాలు ఉంటాయి.

**2. సూర్య కిరణాల నుండి చర్మ రక్షణ**

ఈ విత్తనం మీ చర్మాన్ని టానింగ్ నుండి రక్షించడానికి UV కిరణాలను నిరోధించడానికి పనిచేస్తుంది. కామకస్తూరి విత్తనాలను తీసుకోవడం వల్ల సూర్యరశ్మి వల్ల కలిగే నష్టాన్ని శాశ్వతంగా తిప్పికొట్టవచ్చు. హానికరమైన UV కిరణాల నుండి మీ చర్మాన్ని రక్షించుకోవడానికి ఈ విత్తనాలను తినండి.

**3. సహజ ఎక్స్‌ఫోలియేటర్**

చియా విత్తనాలు సహజ ఎక్స్‌ఫోలియేటర్‌గా పనిచేస్తాయి. ఇవి మీ చర్మానికి తేమను అందించడంతోపాటు మీ ముఖంలోని సెబమ్ మరియు మురికిని తొలగించడం ద్వారా మీ చర్మాన్ని తాజాగా మరియు శుభ్రంగా ఉంచుతాయి.

**4. మొటిమలకు దివ్యౌషధం**

ఉత్తమమైన ఫేస్ వాష్, సీరమ్ మరియు ఫేస్ ప్యాక్ ఉపయోగించిన తర్వాత కూడా మీరు మొటిమలతో పోరాడుతున్నారా? కామకస్తూరి విత్తనాల ద్వారా దీని నుండి ఉపశమనం పొందవచ్చు. ఈ విత్తనాలు మొటిమలను వదిలించుకోవడానికి సహాయపడతాయి

**5. డార్క్ స్పాట్స్ తొలగింపు**

విటమిన్ ఎ మరియు సి, పొటాషియం, ఐరన్ మరియు ఇతర ముఖ్యమైన పోషకాలతో నిండినందున చియా విత్తనాలు చర్మానికి మేలు చేస్తాయి. ఈ పోషకాలు చర్మ స్థితిస్థాపకతను పెంచుతాయి. డార్క్ స్పాట్‌లను తొలగించి, చర్మాన్ని మెరిసేలా చేస్తుంది. అంతేకాకుండా, కామకస్తూరి గింజల్లో విటమిన్ ఇ మరియు కొవ్వు ఆమ్లాలు పుష్కలంగా ఉంటాయి. ఇది నల్ల మచ్చలను తేలికగా చేస్తుంది మరియు ఇతర చర్మ నష్టాలను సులభంగా నయం చేస్తుంది.

**చియా విత్తనాలు ఎక్కువగా తినడం వల్ల దుష్ప్రభావాలు కలుగుతాయా? (దుష్ప్రభావాలు)**

చియా విత్తనాలు ఉక్కిరిబిక్కిరి అయ్యే ప్రమాదాన్ని పెంచుతాయి. కాబట్టి వీటిని జాగ్రత్తగా తీసుకోవడం మంచిది. ముఖ్యంగా మీకు మింగడం కష్టంగా ఉంటే జాగ్రత్తగా ఉండండి. ఎండిన విత్తనాలు నీటిలో నానబెట్టినప్పుడు ఉబ్బుతాయి. ఎండిన విత్తనాలు 10-12 రెట్లు ఎక్కువ ద్రవాన్ని గ్రహిస్తాయి కాబట్టి వాటిని తినేటప్పుడు జాగ్రత్త తీసుకోవాలి.

39 ఏళ్ల వ్యక్తి కామకస్తూరి విత్తనాలను తినడం వల్ల ప్రమాదంలో పడ్డాడు. వారు ఒక చెంచా ఎండు గింజల తర్వాత ఒక గ్లాసు నీరు తాగుతుంటారు. విత్తనాలు అతని అన్నవాహికలోకి విస్తరించి అడ్డంకిని కలిగించాయి మరియు దానిని తొలగించడానికి అతను అత్యవసర పరిస్థితులలో వైద్య సహాయకుడిని సందర్శించవలసి వచ్చింది. ఈ విత్తనాలను తినడానికి ముందు కనీసం 5-10 నిమిషాలు నానబెట్టడం మంచిది. మింగడంలో ఇబ్బందులు ఉన్నవారు వాటిని తినేటప్పుడు మరింత జాగ్రత్తగా ఉండాలి.

## సమరసత సేవా ఫౌండేషన్ సమావేశం



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా పరవాడ మండలం ముత్యాలమ్మపాలెం పంచాయతీ దిబ్బపాలెం గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం కేంద్రంగా సమరసత సేవా ఫౌండేషన్ సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో పరవాడ సబ్ డివిజన్ ధర్మప్రచారక్ వెన్నల అప్పలనాయుడు మాట్లాడుతూ ప్రతీ నెలలో సమావేశం జరగాలని, ప్రతి నెలలో గ్రామంలో ధార్మిక జట్టు సమావేశం దేవాలయం కేంద్రంగా జరగాలని, ప్రతీ వారం దేవాలయం కేంద్రంగా సత్సంగము, భజన, జరగాలని చెప్పారు. నెలలో పౌర్ణమికి జరగవలసిన కార్యక్రమాలు, సామూహిక హారతి, ఏకాదశి నగర సంకీర్తన, ఇంటింటా ధర్మ ప్రచారంలో గ్రామంలో ఉన్న అందరూ కలిసి పాల్గొనాలని కోరారు. రాబోయే నెలలో పరవాడ మండలం హిందూ సమ్మేళనం కార్యక్రమం జరగాలని, ఈ సమ్మేళనంలో హిందూ ధర్మానికి సంబంధించిన అన్ని కళల ప్రదర్శన ఉంటుందన్నారు. ఇప్పటి నుంచి ప్రతీ గ్రామం ధార్మిక జట్టు నుంచి 100 నుండి 200 మంది వచ్చే విధంగా జట్టు వ్యక్తులు నిర్ణయించాలన్నారు. మండలంలో ఉండే వివిధ ధార్మిక సంస్థలను ఆహ్వానించాలన్నారు. అనంతరం ఇంటింటా కరపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండలం సభ్యులు చింతకాయల బంగార్రాజు, దేవాలయం సభ్యులు కొవిరి దుర్గాలు, బొంది మహేష్, చింతకాయల రాజమ్మ, బొంది దేవి, చింతకాయల బంగారమ్మ, బొంది కాసులమ్మ, కోవిరి చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధిలో కృషి కబాడీ అప్పారావు



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా పరవాడ మండలం పెదముషిడివాడ ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను స్థానిక సర్పంచ్ పల్లా నాగమణి కుమారుడు పల్లా అప్పారావు(కబడ్డీ) బ్లేడ్ ట్రాక్టర్ సహాయంతో శుభ్రం చేయించారు. స్థానిక జడ్పీ హైస్కూల్ నుంచి మొదలుపెట్టి పంచాయతీ పరిధి గండివానిపాలెం వరకు ప్రధాన రహదారికి ఇరువైపులా గుబురుగా పెరిగి రోడ్డును కప్పేస్తున్న ముళ్ల పొదలను, పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేయించారు. రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలు ఏపుగా పెరగడంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనపించక వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో కబడ్డీ అప్పారావు ప్రత్యేక చొరవతో, గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్నారని, రోడ్డుకు ఇరువైపులా శుభ్రం చేయించడంతో గ్రామస్తులతో పాటు వాహనదారులు హర్షాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## అంగరంగ వైభవంగా పైడితల్లి అమ్మవారి పందిరి రాట మహోత్సవం

**విజయనగరం:** కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి ఉత్తరాంధ్ర ఆరాధ్యదైవం శ్రీ పైడితల్లి అమ్మవారి జాతర మహోత్సవాలు బుధవారం పందిరి రాట మహోత్సవంతో ఘనంగా ప్రారంభమయ్యాయి. స్థానిక మూడు లాంతర్ల వద్దనున్న చదరగుడిలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఉదయం 8 గంటలకు సుమారు వంద మంది భక్తులు పైడితల్లి అమ్మవారి మండల దీక్షలను చేపట్టారు. ఆలయ కార్య నిర్వహణ అధికారిణి కె.ఎల్.సుధారాణి మండల దీక్షలు చేపట్టిన భక్తులకు దీక్షావస్త్రాలను, మాలలను అందజేశారు. అనంతరం 9:30 గంటలకు చంద్రగిరి ఆవరణలో వేద పండితుల వేదమంత్రాల నడుమ అమ్మవారి పందిరి రాటను వేసి ఉత్సవాలు ప్రారంభించారు. నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక రైల్వే



స్టేషన్ వద్దనున్న వనం గుడి పందిరిలాట ఉత్సవాన్ని కనుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కార్య నిర్వహణ అధికారిణి సుధారాణి మాట్లాడుతూ జిల్లా అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు, భక్తులు, పెద్దలందరి సహాయ సహకారాలతో ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. అమ్మవారి పందిరి రాట మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకో గలిగామని తెలిపారు. మరి కొద్ది రోజుల్లో సిరిమాను ఎక్కడ వెలిసింది అన్నదానిపై వివరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ వార్డ్ సభ్యులు, వార్డ్ కార్పొరేటర్లు, దేవస్థానం సిబ్బంది, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## సముద్రంలో చైనాకు గట్టి ఎదురుదెబ్బ



సముద్ర జలాలపై ఆధిపత్యం కోసం ఇరుగు పొరుగు దేశాలతో కయ్యానికి కాలుదువ్వుతున్న చైనాకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. చైనాకు సమీపంలోని పసుపు సముద్రం (ఎల్లో సీ) జలాల్లో చైనా జలాంతర్గామి ఘోర ప్రమాదంలో చిక్కుకుంది. ఫలితంగా అందులో ఉన్న 55 మంది మరణించారని వార్తలు వచ్చాయి. సముద్రంలో ఉన్న ఉచ్చులో సబ్ మెరైన్ చిక్కుకుపోవడం వల్లే ప్రమాదం జరిగిందని తెలుస్తోంది. ఈ ఉచ్చు శత్రు దేశాల నౌకలు రాకుండా అడ్డుకోవడానికి చైనా వేసిందేనని చెబుతున్నారు. దీంతో చైనా పరిస్థితి తన గొయ్యి తానే తవ్వుకున్నట్టు అయ్యింది.

అయితే ఈ ప్రమాదం ఇప్పుడు జరిగింది కాదు. ఆగస్టు 21నే జరగ్గా ఇప్పుడు తాజాగా వెలుగు చూసింది. ఈ విషయంపై చైనా మాత్రం ఎప్పటిలానే బయటకు తెలియనీయకుండా గుంభనంగా వ్యవహరిస్తోంది. ఈ విషయాన్ని బ్రిటీష్ మీడియా బయటపెట్టడంతో ఈ ఘటన వెలుగుచూసింది. మరోవైపు అణు లీకేజీలు కూడా సబ్ మెరైన్ ప్రమాదానికి కారణమై ఉండొచ్చనే వాదన కూడా వినిపిస్తుండటం గమనార్హం.

ఈ ఘటన పూర్తి వివరాల్లోకి వెళ్తే, చైనాకు చెందిన అణుశక్తి సబ్ మెరైన్ '093-417' ఆగస్టు 21న ఘోర ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో అందులో ఉన్న 55 మంది సిబ్బంది మృత్యువాత పడ్డారు. ప్రమాదం జరిగి 40 రోజులు దాటినా చైనా ఈ ప్రమాదం గురించి వెల్లడించలేదు.

ఈ నేపథ్యంలో తాజాగా బ్రిటన్ ఇంటెలిజెన్స్ వర్గాల రిపోర్టుల ఆధారంగా 'డైలీ మెయిల్' సంచలన కథనాన్ని ప్రచురించింది. ఆగస్టులోనే అమెరికా నౌకాదళ నిపుణులు ఈ సబ్ మెరైన్ ప్రమాదం గురించి చెప్పగా అప్పట్లో తైవాన్, చైనా రెండూ ఈ ప్రచారాన్ని ఖండించాయని తేలింది. కానీ, తాజాగా బ్రిటన్ సబ్ మెరైనర్లు కూడా ఈ ప్రమాదం విషయాన్ని ధ్రువీకరించడం విశేషం.

చైనాలోని షాండాంగ్ ప్రావిన్స్ సమీపంలోని ఎల్లో సముద్రంలో ఆగస్టు 21వ తేదీ ఉదయం 8.21 సమయంలో చైనా అణుశక్తి సబ్ మెరైన్ '093-417' సముద్రంలో ఇరుక్కుపోయింది. సబ్ మెరైన్ 350 అడుగులకు పైగా పొడవు ఉంటుంది. సముద్రంలో చిక్కుకుపోవడంతో ఆ జలాంతర్గామిలో బ్యాటరీల శక్తి అయిపోయింది. ఫలితంగా అందులో ఉన్న ఎయిర్ ప్యూరిఫైయర్, ఎయిర్ ట్రీట్మెంట్ వ్యవస్థలు పనిచేయడం ఆగిపోయాయి. దీంతో ప్రత్యామ్నాయ వ్యవస్థకు మార్చారు. కానీ, అదికూడా విఫలమై గాలి కలుషితమై హైపాక్సియా అనే పరిస్థితి ఏర్పడి ఉండొచ్చని బ్రిటిష్ నిపుణులు చెబుతున్నారు.

సబ్ మెరైన్‌కు మరమ్మతులు చేయడానికి అందులో ఉన్న ఇంజనీర్లు, సిబ్బందికి దాదాపు ఆరు గంటల సమయం పట్టింది. అయితే అంతదాకా సరైన ఆక్సిజన్ అందక 55 మంది ప్రాణాలు కోల్పోయారు. వీరిలో 22 మంది ఆఫీసర్లు, ఏడుగురు ఆఫీసర్ క్యాడెట్లు, తొమ్మిది మంది పెట్టీ ఆఫీసర్లు, 17 మంది నావికులు ఉన్నారని చెబుతున్నారు. అలాగే సబ్ మెరైన్ కెప్టెన్ కూడా ఉన్నట్టు పేర్కొంటున్నారు.

ఈ సబ్ మెరైన్ ప్రమాదం జరిగిన ప్రదేశానికి సమీపంలో క్వింగ్ డావ్ నౌకాదళ స్థావరం ఉంది. దీని సమీపంలోకి అమెరికా, బ్రిటన్‌ల జలాంతర్గాములు రాకుండా ఎల్లో సముద్రంలో చైనా ఉచ్చును ఏర్పాటు చేసింది. బీజింగ్ నౌకాదళం ఇలాంటి ఉచ్చులను సముద్ర జలాల్లో వేస్తోంది.

సబ్ మెరైన్ ప్రమాదం జరిగిన వెంటనే పశ్చిమ దేశాలకు చెందిన పలు పత్రికల్లో కథనాలు వచ్చాయి. అయితే అప్పట్లో చైనా, తైవాన్ అధికారులు ఇలాంటి ఘటన ఏదీ జరగలేదని తోసిపుచ్చారు. అమెరికాకు చెందిన నౌకాదళ నిపుణుడు హెచ్ఐ సట్టన్ ఆగస్టు 22న చైనా నౌకాదళంలో అణుశక్తి సబ్ మెరైన్ ప్రమాదానికి గురైనట్లు అనుమానం వ్యక్తం చేశారు. ప్రమాదం జరిగిన సబ్ మెరైన్ నుంచి ఆ సమయంలో ఎన్‌క్రిప్టెడ్ ఆటోమేటిక్ సిగ్నల్స్ కూడా పొరుగు దేశాలకు వెళ్లినట్టు సమాచారం.

మరోవైపు సబ్ మెరైన్ ప్రమాద సమయంలో చైనా అధ్యక్షుడు షీ జిన్ పింగ్ బ్రిక్స్ సమావేశాల్లో ఉన్నారు. ప్రమాద ఘటన సమాచారం ఆయనకు తెలియడంతోనే ఆయన ప్రసంగం నుంచి హఠాత్తుగా వైదొలిగారని చెబుతున్నారు.

## డెంగ్యూ నివారణకు కొబ్బరినూనె

డెంగ్యూ జ్వరం విస్తరిస్తోంది. కొబ్బరి నూనెను మీ మోకాళ్ల నుండి మీ కాలి వరకు రాయండి. ఇది ఉదయం నుంచి రాత్రి వరకు యాంటీబయాటిక్ పొరలా పనిచేస్తుంది. డెంగ్యూ దోమ మోకాలి ఎత్తు కంటే ఎక్కువ ఎగరదు.

ఎవరైనా డెంగ్యూతో బాధపడుతున్నట్లయితే, పచ్చి యాలకుల గింజలను నోటికి రెండు వైపులా ఉంచుకోండి, వాటిని నమలకుండా జాగ్రత్త వహించండి. ఖాళీ నోటిలో ఉంచడం ద్వారా, రక్త కణాలు మామూలుగా మారతాయి మరియు ప్లేట్లెట్స్ వెంటనే పెరుగుతాయి.

డెంగ్యూ వ్యాధిని తగ్గించే సామర్థ్యం ఆయుర్వేదం మరియు హోమియోపతి ఔషధాలకి ఉంది. బొప్పాయి ఆకు రసాన్ని తేనెతో కలిపి తీసుకుంటే ప్లేట్లెట్స్ పెరిగి డెంగ్యూ జ్వరం త్వరగా తగ్గే అవకాశం ఉంది. కానీ ఇది ఒక చెంచాడు మోతాదులో తీసుకోవాలి. ఎక్కువా తీసుకుంటే ప్రమాదం. ఏదైనా ముందుగా వైద్యులను సంప్రదించి వారి పర్యవేక్షణలో మందులు వాడి డెంగ్యూ వంటి జ్వరాలను తగ్గించుకోవాలి. స్వంత వైద్యం వికటించి ప్రమాదంలో పడటం కన్నా ఇంటువంటివి రాకుండా ముందస్తు నివారణ చర్యలు, జాగ్రత్తలు తీసుకోవడం ఎంతైనా ఉత్తమం.

## "స్థాయిలు మరచి ఆరోపణలు అభ్యంతరకరం

దిగజారుడు రాజకీయాలకు భారత దేశం చిరునామా అనుకోవాలా!

అందునా మన తెలుగు రాష్ట్రాలు ముందు వరసలో. రాష్ట్రాలు, కేంద్రంతో, కేంద్రం రాష్ట్రాలతో సిగ పట్లు.

ఎవరి పట్టు కోసం వారి పాట్లు సర్వ సాధారణం.

ప్రజా ప్రయోజనం కన్నా, పార్టీ ప్రయోజనమే మిన్న. అందరిదీ అధికార దాహమే.

అభియోగాలు, విభేదాలు, విమర్శలు అన్నీ స్వప్రయోజనమే. కుటుంబ పాలన కోసం పడరాని పాట్లు. ఎవరికీ ఎవరూ తీసిపోరు.

అందరూ అందలం ఎక్కడానికి వేసే ఎత్తుగడలే. మిత్రులు, పొత్తులు, ఎత్తులు, చిత్తులు పాచికలలో భాగమే.

ఎవరిని నమ్మాలో ఎవరిని నమ్మకూడదో అన్న సందేహం కొందరిది, అందునా ఓటరుది.

సందిగ్ధంలో ఓటరు, దిగ్బంధంలో అభివృద్ధి. ఎవరి ప్రయోజనం వారిది.

స్వప్రయోజనం ప్రక్కన పెట్టి సామాజిక ప్రయోజనం కోసం పాటు పడే నాయకత్వం నేడు కావాలి.

అది అంత సులువు అని పించుట లేదు. ముందు విమర్శల పర్వానికి స్వస్తి పలకాలి.

చట్టాలను కఠిన తరం చేయాలి. వ్యక్తి గత దూషణలు, ఆరోపణలు నిరోధించాలి.

పిఎం, సిఎం పైన ఐనా సిఎం, పిఎం పైన ఐనా ఓ మాజీ మంత్రి నేటి మహిళా మంత్రి పైనా ఆరోపణలు అనర్థదాయకం, సమర్థనీయం ఏమాత్రం కాదు.

ఇక్కడ పార్టీలను ప్రక్కన పెట్టి వ్యక్తుల మనోగతం అవగతం చేసుకోవాలి.

ఇలాంటి సంఘటనలను ఎవరూ సమర్థించరు.

తిరిగి ఎవరూ ఇలాంటి అవాకులు, చవాకులు వాడకుండా చట్టాలు చేయాలి.

**డా. నండూరి రామకృష్ణ,**
**04.10.2023.**

## సేవ

ఆ॥ శరణు వేడగానే శరణ మొసగునట్టి
రామచంద్రులిపుడు రారు గనక
శక్తి గలిగి నీవు, శరణు వేడు జనుల
సేవ చేయవలెను చెలిమి తోడ.

## దానం

ఆ॥ అతిథులకెపుడింత యాతిథ్యమీయని
డబ్బు లున్నవాని ధనము కూడ
సిగ్గుపడును వాని చెంతనుండ, కనుక
చిన్నమయిన పంచు, చెలిమి తోడ

**డా. కొచ్చర్లకోట వెంకట సత్యనారాయణ మూర్తి, 9538742224**

## ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధనే ఈ ప్రభుత్వ లక్ష్యం: కె.కె రాజు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధనే లక్ష్యంగా గౌరవ ముఖ్యమంత్రి వర్యులు వై.యస్ జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేయబడుతున్న జగనన్న అరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా ఈ రోజు విశాఖ ఉత్తర నియోజక వర్గం 48వార్డు ఎన్‌హెచ్-16 బర్మా క్యాంపు వై.యస్.ఆర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపులో ముఖ్య అతిథిగా కె.కె రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లడుతూ గౌరవ ముఖ్యమంత్రి వర్యులు వై.యస్ జగన్మోహన్ రెడ్డి బాధ్యతలు స్వీకరించన నాటి నుండి ప్రతి సంక్షేమ పథకం ప్రజల ముంగిటికే అందే విధంగా చేయాలనే ఉద్దేశంతో గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసి సత్ఫలితాలు సాధించిన ఈ ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం శ్రీకారం చుట్టడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమం ద్వార ఒక్క పైసా ఖర్చు లేకుండా వైద్య పరీక్షలు మందులు ఉచిత కళ్ళ జోల్లు ఇచ్చి వారిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరుగుతుందని అన్నారు. ఈ అవకాశాన్ని ప్రతీ ఒక్కరు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ ఆర్.జి.వి క్రిష్ణ, 48వార్డు ఇంచార్జ్ నీలి రవి, ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు, స్టాండింగ్ కమిటీ మెంబర్ కంటిపాము కామేశ్వరి, 14వార్డు కార్పొరేటర్ కె.అనిల్ కుమార్ రాజు, కో-ఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు, మండల అధ్యక్షులు జి.వి రమణి, జెసిఎస్ మండల కన్వీనర్ వసంతల అప్పారావు, రాష్ట్ర యాత కార్పొరేషన్ చైర్మన్ పిల్లి సుజాత, వార్డు అధ్యక్షులు పీలా వెంకట లక్ష్మి, దుప్పలపూడి శ్రీనివాసరావు, డైరెక్టర్లు ప్రసాద్, దిడ్డి రమేష్, సీనియర్ నాయకులు కర్రి రామారెడ్డి, రాజన గంగరాజు, పి.పద్మా, అప్పారావు, శంకరరావు, చిరంజీవి, బోగవల్లి గోవింద్, బి.గోవింద్, కె.చిన్న, గురువోజి, యం.గోపి, ఆదిరెడ్డి శ్రీను, గౌష్, రాము, జీవీఎంసీ అధికారులు, మెడికల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## స్పందన అర్జీలను వేగంగా పరిష్కరించాలి



**అనకాపల్లి/మాడుగుల, (విశాఖ సమాచారమ్):** జగనన్నకు చెబుదాం (స్పందన) అర్జీలను వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి అధికారులను ఆదేశించారు. బుధవారం మాడుగులలో జరిగిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ఆయన ప్రజల నుండి దరఖాస్తులు, ఫిర్యాదులు స్వీకరించారు. తిరస్కరించబడిన దరఖాస్తుల పూర్తి సమాచారం వివరంగా తెలియజేయాలన్నారు. స్పందనకు 210 దరఖాస్తులు వచ్చాయి వీటిలో ఎక్కువగా భూ సమస్యలు, డి-పట్టాలు మంజూరు చేయమని, రేషన్ కార్డుల మంజూరుకు దరఖాస్తులు వచ్చాయి. కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి, అడిషనల్ ఎస్పీ బి. విజయ భాస్కర్ డిఆర్డిఏ పిడి లక్ష్మీపతి దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఎం.వి.రత్నం, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల్లోంచి!

ప్రజల్లోంచి విద్యావంతులు
విద్యనిగౌరవించరు!
ప్రజల్లోంచి, డాక్టర్లు, లాయర్లు
పేషంట్స్, క్లయింట్స్ నుండి ధనాన్ని పిండుతారు!
ప్రజల్లోంచి న్యాయమూర్తులు
90% ప్రజలకు న్యాయం చేయరు!
ప్రజల్లోంచి రాజకీయ నాయకులు
ప్రజా సేవలకి దూరం!
ప్రజల్లోంచి ఆదర్శవంతులు
మాటల్లోనే చేతలు దూరం!
ప్రజల్లోంచి కవులు, గాయకులు
ధనం కోసం పడరాని పాట్లు!
ప్రజల్లోంచి పండితులు, పామరులు
నిత్యం లేమితో బాధపడేవారు!
ప్రజల్లోంచి సాహితీవేత్తలు
ఊసుపోని సీనియర్ సిటిజన్స్!
ప్రజల్లోంచి ధనవంతులు
ధనాన్ని ఎలా పాడుచెయ్యాలని
ప్రజల్లోంచి దేశాధినేతలు
పేరుకే, అసలులేదు!
ప్రజల్లోంచి కార్పొరేటర్లు
మాయచేసి ధనం కూడ బెట్టే దిట్టలు!
ప్రజల్లోంచి టాటాలు బిర్లాలు
కొన్ని వేలకుటుంబాల సేవలకి అధికారులు!
ప్రజల్లోంచి నటులు, మహానటులు
చివరికి తమకి మిగుల్చుకోని అహంకారులు!
ప్రజల్లోంచి పుట్టి, తల్లి పాలు త్రాగి
రొమ్మునేగుద్దిన చందాన
ప్రజల్నే హింసలు పాల్జేస్తున్న
సామాజిక న్యాయం లేని ఘనులు

**- జి.ఎస్.కె. సాయి బాబా**

## మీడియాపై మోడీ ఉక్కుపాదాన్ని ఖండించండి

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** క్రూరమైన యుఎపిఎ చట్టంలోని వివిధ సెక్షన్ల కింద నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా పలువురు జర్నలిస్టులు, మీడియా సంస్థల కార్యాలయాలు, స్టాండ్-అప్ కమెడియన్లు, శాస్త్రవేత్తలు, సాంస్కృతిక చరిత్రకారులు, విమర్శకుల ఇళ్లపై ఢిల్లీ పోలీసులు మంగళవారం తెల్లవారుజామున దాడులు చేయడాన్ని సిపిఎం అనకాపల్లి జిల్లా కమిటీ ఖండిస్తోంది.

న్యూస్‌క్లిక్‌పై జరిగిన దాడిని మీడియాపైన, ప్రాథమిక హక్కు అయిన భావప్రకటనా స్వేచ్ఛపైన జరిగిన దాడి అన్నారు. మోదీ ప్రభుత్వం గత తొమ్మిదేళ్లుగా బిబిసి, న్యూస్ లాండ్రీ, దైనిక్ భాస్కర్, భారత్ సమాచార్, కశ్మీర్ వాలా, వైర్ వంటి వివిధ మీడియా సంస్థలను అణచివేయడానికి, వేధించడానికి, బెదిరించడానికి దర్యాప్తు సంస్థలను సాధనాలుగా చేసుకుంటున్నది. ఇప్పుడు న్యూస్ క్లిక్‌తో సంబంధమున్న వారిపై దాడులు చేయిస్తోంది. నిజాలు చెప్పే జర్నలిస్టులపై నిరంకుశంగా దాడులు చేయడం ఎంతమాత్రం సహించరానిది. మీడియాను హింసించి, అణచివేసేందుకు వ్యవస్థీకత కుట్ర జరుగుతోంది. దర్యాప్తు సంస్థలను సాధనాలుగా చేసుకుని అసమ్మతిని, భిన్నాభిప్రాయాలను అణిచివేసేందుకు మోడీ ప్రభుత్వం పన్నిన పన్నాగంలో భాగంగానే ఈ దాడులు జరుగుతున్నాయి. ఈ అప్రజాస్వామిక చర్యకు వ్యతిరేకంగా ప్రజాతంత్రవాదులు, మేధావులు ముందుకు వచ్చి ఈ క్రూరమైన విధానాలను వ్యతిరేకించాలని సిపిఎం విజ్ఞప్తి చేస్తోంది.

## భారత్‌కు స్వర్ణం అందించిన పరుగుల రాణి పారుల్ చౌదరి




హాంగ్ జౌ : ఆసియా క్రీడల్లో భారత అథ్లెట్ల హవా కొనసాగుతోంది. భారత లాంగ్ డిస్టెన్స్ రన్నర్ పారుల్ చౌదరి 5000 మీటర్ల పరుగులో భారత్‌కు స్వర్ణం అందించింది.

28 ఏళ్ల పారుల్ చౌదరి 15:14:75 నిమిషాల టైమింగ్‌తో రేసులో అగ్రస్థానంలో నిలిచింది. జపాన్‌కు చెందిన రిరికా హిరోనకా రజతం, కజకిస్థాన్‌కు చెందిన కరోలిన్ కిప్కిరూయ్ కాంస్యం దక్కించుకున్నారు. ఈ రేసులో పసిడి కాంతులు విరజిమ్మిన పారుల్ చౌదరి 3000 మీటర్ల స్టీపుల్ ఛేజ్ అంశంలో ఇప్పటికే రజతం సాధించింది.

5 వేల మీటర్ల రేసులో అద్భుత ప్రదర్శన కనబర్చిన పారుల్ రేసులో చాలా వరకు వెనుక ఉండిపోయింది. అయితే, ఒక్కసారిగా పుంజుకున్న ఆమె ఫినిషింగ్ లైన్ వరకు అదే ఊపు కొనసాగించింది. జపాన్ అథ్లెట్ హిరోనకాదే స్వర్ణం అని అందరూ భావించినా, అనూహ్య రీతిలో ఆమెను అధిగమించిన పారుల్ రేసులో విజేతగా నిలిచింది.

ఈ స్వర్ణంతో భారత్ ఖాతాలోని బంగారు పతకాల సంఖ్య 14కి పెరిగింది. మొత్తంగా 68 పతకాలతో భారత్ ఈ ఆసియా క్రీడల్లో నాలుగో స్థానంలో కొనసాగుతోంది. ఆతిథ్య చైనా, జపాన్, దక్షిణ కొరియా వరుసగా తొలి మూడు స్థానాల్లో ఉన్నాయి

## సిక్కింలో మెరుపు వరదలు 23 మంది ఆర్మీ సిబ్బంది గల్లంతు



**గ్యాంగ్‌టక్:** ఈశాన్య రాష్ట్రం సిక్కింలో ఆకస్మిక వరదలు సంభవించాయి. ఉత్తర సిక్కింలో కురిసిన కుండపోత వర్షానికి లాచెన్ లోయలో గల తీస్తా నది ఉప్పొంగడంతో ఈ వరదలు చోటుచేసుకున్నాయి.

ఇందులో 23 మంది ఆర్మీ సిబ్బంది గల్లంతైనట్లు రక్షణశాఖ వర్గాలు వెల్లడించాయి. కొన్ని వాహనాలు కూడా నీటమునిగాయి. ఆర్మీ సిబ్బంది కోసం భారీఎత్తున గాలింపు చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు.

## టైప్ 2 మధుమేహంతో ఆయుక్షీణం



వచ్చే వరకు తెలీకుండా వచ్చేసి ప్రాణాలు తోడేసే మాయదారి రోగాల్లో షుగర్ వ్యాధి ఒకటి. రోజులు గడుస్తున్న కొద్దీ షుగర్ బారిన పడుతున్న వారి సంఖ్య భారీగా పెరుగుతోంది. టైప్ 2 మధుమేహం బారిన పడిన వారి జీవితకాలం ఎంతలా తగ్గుతుందన్న షాకింగ్ నిజాల్ని వెల్లడించింది లాన్సెట్ తాజా రిపోర్టు.

టైప్ 2 మధుమేహం బారిన పడినోళ్లు ముఖ్యంగా గుండెపోటు, పక్షవాతం, మూత్రపిండాల సమస్యలతో పాటు క్యాన్సర్‌కు కారణమయ్యే పరిస్థితులు ఉన్నట్లుగా పేర్కొన్నారు.

టైప్ 2 మధుమేహం బారిన పడితే సగటు జీవితకాలం పద్నాలుగేళ్ల వరకు క్షీణిస్తుందని తాజా నివేదిక షాకింగ్ నిజాన్ని వెల్లడించింది. 40 ఏళ్ల వయసులో దీని బారిన పడితే పదేళ్లు, యాభైఏళ్ల వయసులో వస్తే కనీసం ఆరేళ్లు ముందుగా మరణించే ప్రమాదం పొంచి ఉందని హెచ్చరిస్తున్నారు. అధిక ఆదాయం ఉన్న పంద్నొమ్మిది దేశాల్లోని 15 లక్షల మంది ప్రజల నుంచి సేకరించిన సమాచారాన్ని విశ్లేషించటం ద్వారా ఈ అంశాల్ని వెల్లడిస్తున్నట్లు చెబుతున్నారు. టైప్ 2 షుగర్ ఉచ్చులో పడకుండా ఉండేందుకు వీలుగా మార్పులు చేసుకోవాలని, నాణ్యత లేని ఆహారం వల్ల ఉబకాయం, అధిక సమయం కూర్చొని ఉండటం వల్ల, శారీరక వ్యాయామం లేకపోవటం వల్ల కూడా టైప్ 2 మధుమేహం బారిన పడేందుకు అవకాశం ఉంటుందని హెచ్చరిస్తున్నారు.

దీని బారిన పడుతున్న యువత సంఖ్య అంతకంతకూ పెరుగుతోందన్నది తాజా అధ్యయనం. టైప్ 2 షుగర్ బారిన పడకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తల్ని పక్కా పాటించాల్సిన అవసరం ఉందని చెప్పక తప్పదు.

## నాందేడ్ ప్రభుత్వాస్పత్రిలో 48 గంటల్లో 31 మంది మృతి



మహారాష్ట్రలోని నాందేడ్ ప్రభుత్వ ఆస్పత్రిలో దారుణం చోటు చేసుకుంది. 48 గంటల్లోనే ఏకంగా 31మంది ప్రాణాలు కోల్పోయారు. ఇంకా 71 మంది రోగుల పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. ఈ వ్యవహారం ఇప్పుడు దేశ వ్యాప్తంగా సంచలనంగా మారింది. బీజేపీ ప్రభుత్వంపై మహారాష్ట్ర నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మహారాష్ట్రలోని నాందేడ్ ప్రభుత్వ ఆసుపత్రిలో మరణాలు కొనసాగుతున్నాయి. గత 48 గంటల్లోనే 31 మంది మృతి చెందారు. ఇంకా 71 మంది రోగుల పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు తెలుస్తుంది. మరణాలకు వైద్య సిబ్బంది నిర్లక్ష్యం, మందుల కొరత కారణం కాదని, రోగులకు సరైన వైద్యం అందించినా వారు కోలుకోలేదని చెప్పారు ఆస్పత్రి డీన్ శామ్‌రావ్.

ప్రభుత్వ ఆస్పత్రిలో ఏకంగా 31మంది చనిపోవడంపై ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయి. ప్రచారం తప్ప ప్రజల కోసం బీజేపీ ప్రభుత్వం తీసుకున్న చర్యలు శూన్యమంటూ మండిపడ్డారు. నాందేడ్ ఆస్పత్రి ఘటనపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ట్విటర్‌లో ఘాటుగా స్పందించారు. సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. దీంతో శివసేన ఎంపీ హేమంత్ పాటిల్ శంకర్రావ్ చవాన్ ప్రభుత్వ ఆస్పత్రిని సందర్శించారు. అక్కడి పరిస్థితులను పరిశీలించారు. మరుగుదొడ్లు అధ్వానంగా ఉండడంపై ఆగ్రహం వ్యక్తం చేశాడు. వెంటనే ఆస్పత్రి డీన్ శ్యామ్‌రావ్ వాకోడేను పిలిపించి అపరిశుభ్రతపై గట్టిగా నిలదీశారు.

అంతటితో ఆగకుండా డీన్‌తోనే మరుగుదొడ్లను శుభ్రం చేయించారు. ఎంపీ పైపుతో గోడలపై నీళ్లు కొడుతుండగా డీన్ వైపర్‌తో మరుగుదొడ్లను శుభ్రం చేశారు. ఆస్పత్రి డీన్‌తో ఎంపీ మరుగుదొడ్లు కడిగించిన వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. ఎంపీ తీరుపై మిశ్రమంగా స్పందిస్తున్నారు నెటిజన్లు. ఏది ఏమైనా ఆసుపత్రిలో 48 గంటల్లోనే ఇంతమంది ప్రజల ప్రాణాలు కోల్పోవడం అనేది తీవ్రంగా పరిగణించాల్సిన అంశం. మరి ఈ ఘటనపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో చూడాలి.

## దుర్గామాత రాట మహోత్సవాన్ని ప్రారంభించిన రత్నాకర్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక గవరపాలెం పీలా వెంకటరెడ్డి నాయుడు గారి వీధిలో శివశక్తి ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో నిర్వహించే 29వ దసరా నవరాత్రి మహోత్సవ వేడుకలలో భాగంగా దుర్గామాత అమ్మవారి రాట మహోత్సవానికి ముఖ్యఅతిథిగా అనకాపల్లి వైసీపీ పార్లమెంటరీ పరిశీలకులు దాడి రత్నాకర్ విచ్చేశారు. అక్టోబర్ 15 నుంచి 25 వరకు నిర్వహించే దసరా శరన్నవరాత్రుల వేడుకలను రాట వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రత్నాకర్ మాట్లాడుతూ, ఈ దసరా వేడుకల్లో ప్రజలందరూ పాల్గొని అమ్మవారి కృపాకటాక్ష వీక్షణలు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో 81వ కార్పొరేటర్ లక్ష్మీ సౌజన్య రాంబాబు, పీలా రాముడు, కాండ్రేగుల నాగేష్, బుద్ధ జగన్, కొణతాల గణేష్, పెంటకోట సత్యనారాయణ, పీలా అప్పలనాయుడు, బుద్ధ బలరాం, పెంటకోట గిరిబాబు, పెంటకోట వరప్రసాద్, కొణతాల పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## తపాలా ఉద్యోగుల 8 గంటల పని విధానం అమలు చేయాలి




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** గ్రామీణ తపాలా ఉద్యోగులను డిపార్ట్‌మెంట్ ఉద్యోగులుగా గుర్తించాలని, 8 గంటల పని విధానం అమలు చేయాలని, సివిల్ సర్వెంట్ హోదా కల్పించాలని తదితర దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 4న దేశవ్యాప్తంగా జరిగే సమ్మెకు ఏఐటీయూసీ సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు రాష్ట్ర సమితి సభ్యులు కోన. లక్ష్మణ తెలిపారు.

అనకాపల్లి మండలం లోని మూల పేట గ్రామం లో జరిగిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ ఇప్పటికే దశలవారీ ఆందోళన చేపట్టినప్పటికీ కేంద్ర ప్రభుత్వం స్పందించలేదని, రూ.10,12 వేల చాలీచాలని జీతాలతో గ్రామీణ తపాలా ఉద్యోగులు అహర్నిశలు పని చేస్తున్నారని, జీతాలు వెంటనే పెంచాలని, పెన్షన్ గ్రాట్యుటీ, ఆరోగ్య బీమా తదితర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. 140 సంవత్సరాల చరిత్ర కలిగిన తపాలా శాఖలో కనీస వేతనాలు, సెలవులు, పని గంటల కోసం పోరాటాలు చేయవలసి రావడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు. ఉత్తరాలు, రిజిస్టర్, పార్సిల్, స్పీడ్ పోస్ట్, సేవింగ్ అకౌంట్, రికరింగ్ డిపాజిట్లు, నేషనల్ సేవింగ్ సర్టిఫికెట్లు తదితర లావాదేవీలు, ఆదాయ వనరులు కలిగి లాభాల బాటలో నడుస్తున్న తపాలా శాఖ ఇటీవల ఐపీబీ ఇండియన్ పోస్టల్ పేమెంట్ బ్యాంకుగా అవతరించింది. పీఎల్ఐ, ఆర్పీఎల్ఐ, ప్రమాద బీమా, హౌసింగ్ లోన్ తదితర లావాదేవీలు జరుగుతూ లాభాల్లో నడుస్తున్న తపాలా శాఖ గ్రామీణ తపాలా శాఖ ఉద్యోగులను డిపార్ట్మెంట్ ఉద్యోగులుగా కేంద్ర ప్రభుత్వం గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారం కోసం జరిగే సమ్మెకు ఏఐటీయూసీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు.

సమావేశం లో ఏఐటీయూసీ నాయకులు బంటు. నాగు, ఉప్పిలి. ప్రవీణ్,గణేష్, ఉప్పిలి. నర్సింగరావు కోన. శివ పాల్గొన్నారు.

## జనసేనలో చేరిన ఉషోదయ రమణాజీ



**చోడవరం, (విశాఖ సమాచారమ్):** చోడవరం ఉషోదయ విద్యాసంస్థల చైర్మన్, రాష్ట్ర ప్రైవేటు డిగ్రీ కళాశాలల సంఘ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల రమణాజీ మంగళవారం జనసేనలో చేరారు. జనసేన రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ సమక్షంలో ఆయన ఆహ్వానం మేరకు మచిలీపట్నంలో గల పార్టీ కార్యాలయంలో నాదెండ్ల రమణాజీని అభినందించి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మనోహర్‌ను రమణాజి సత్కరించారు.

## పదవీ విరమణ చేసిన హోంగార్డుకు ఆర్థిక సహాయం అందించిన జిల్లా ఎస్పీ మురళీకృష్ణ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** సబ్బవరం పిఎస్‌లో ట్రాఫిక్ హోంగార్డ్‌గా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ చేసిన కె.కోటేశ్వరరావకు ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో విధులు నిర్వహిస్తున్న హోంగార్డుల ఒక రోజు వేతనం రూ.3,86,950 రూపాయలను విరాళంగా ఇచ్చారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ చేతుల మీదుగా ఈ ఆర్థిక సహాయాన్ని ఒక చెక్కు రూపంలో అందజేశారు.

ఈ సందర్భంగా ఎస్పీ మురళీకృష్ణ మాట్లాడుతూ అనకాపల్లి, సబ్బవరం పి.ఎస్‌లలో ట్రాఫిక్ విధులు నిర్వహిస్తూ కష్టపడి పనిచేసి, ప్రజల ప్రశంసలు పొంది, పోలీసు శాఖకు మెరుగైన సేవలు అందించాడని ఈ సందర్భంగా హోంగార్డు కోటేశ్వరరావును అభినందించారు.

ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో పనిచేస్తున్న హోంగార్డు ఎవరైనా విధి నిర్వహణలో మరణించిన, లేదా పదవీ విరమణ పొందిన వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాలలో పనిచేస్తున్న హోంగార్డులు అందరూ స్వచ్ఛందంగా వారికి వచ్చే ఒక రోజు వేతనాన్ని ఆర్థిక సహాయంగా అందచేస్తారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) బి.విజయ భాస్కర్, జిల్లా పోలీసు కార్యాలయం పరిపాలనధికారి బి.శారద, సీనియర్ అసిస్టెంట్ డి.భవాని పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ పోలేరమ్మ అమ్మవారి వార్షికోత్సవ ఉత్సవం





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పట్టణంలోని శారదా నదీ తీరాన వెలసిన శ్రీ పోలేరమ్మ అమ్మవారి ఏడవ వార్షిక మహోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బి.వి సత్యవతి దంపతులు, అనకాపల్లి వైసీపీ పార్లమెంటరీ పరిశీలకులు దాడి రత్నాకర్ విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు రత్నాకర్, ఎంపీ సత్యవతి దంపతులకు సాదర స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెట్టి సూరిబాబు, పలక చంటి, నమ్మిన రమణాజీ, పలక కాసులు, గై పూరి రాజు, జెట్ నాని, జెట్ వెంకటేష్, బోయిన అప్పారావు, గొర్లెల సత్యనారాయణ, గైపూర్ రాజు, చిన్ని నాయుడు, నమ్మిన లలిత, సౌబండ వెంకట లక్ష్మి, అప్పికొండ వెంకటలక్ష్మి, శలాదుల మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## సీతయ్యపేటలో తెలుగుదేశం జనసేన రిలే నిరాహార దీక్షలు

**చోడవరం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ బుచ్చయ్యపేట మండలం సీతయ్యపేటలో బుధవారం టీడీపీ జనసేన పార్టీ శ్రేణులు భారీ జన సమీకరణతో రిలే నిరాహార దీక్షలను నిర్వహించారు. నియోజకవర్గ ఇన్చార్జ్ తాతయ్య బాబు 'బాబుతో నేను' అనే కార్యక్రమంతో పార్టీ శ్రేణులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కోటేశ్వరరావు, గ్రామ సర్పంచ్ శ్రీనివాస్, పలువురు నాయకులు, మహిళలు, కార్యకర్తలు, భారీగా పాల్గొన్నారు.

## అనకాపల్లి జర్నలిస్ట్ ఫోరం అధ్యక్షులుగా పెంటకోట



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఏపీడబ్ల్యూజేఎఫ్ అనుబంధం అనకాపల్లి జర్నలిస్ట్ ఫోరం నూతన కార్యవర్గం ఏర్పాటయింది. అధ్యక్షులుగా పెంటకోట సత్యనారాయణను (పెంటకోట పవర్) సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శి వి.రమణ (నేషనల్ న్యూస్ ఎక్స్‌ప్రెస్) ఉపాధ్యక్షులుగా పెంటకోట జగన్నాథ రావు (మన్యసీమ) జాయింట్ సెక్రటరీ డిఎన్ కుమార్ (స్టార్ న్యూస్) కోశాధికారి బొడ్డేడ కృష్ణ, ( జనం న్యూస్) కార్యవర్గ సభ్యులు కాండ్రేగుల భాను (దళపతి) వై దేముల నాయుడు (హంటర్ విజన్), కోన సంతోష్ (దళిత కలం), సుబ్రమణ్యం (షార్ప్ న్యూస్), విల్లూరి హరికృష్ణ (గ్రేటర్ టుడే) ఎన్నికయ్యారు.

## షేక్‌ఆలి పాలెంలో జగనన్న ఆరోగ్య సురక్ష



**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** మండలంలో షేక్ ఆలిపాలెంలో బుధవారం నాడు జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని స్థానిక ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతీ ఇంటికి వెళ్లి ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు చేసి వారికి గల అనారోగ్య సమస్యలను గుర్తించి ఉచితంగా వైద్యంతో పాటుగా మందులను కూడా పంపిణీ చేస్తామన్నారు. ఇటువంటి శ్రేయస్కరమైన కార్యక్రమాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. తొలుత ఆయన వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ సుకుమార్ వర్మ, తాశీల్దార్ ఎస్.రాణీ అమ్మాజీ, ఎంపీడీఓ అప్పలనాయుడు, ఎంపీపీ బోదెపు గోవింద్, వైసీపీ పట్టణ అధ్యక్షులు బొద్దపు ఎర్రయ్య దొర, రూరల్ అధ్యక్షులు కొల్లి త్రినాథ్, వెలుగు ఏపీఎం జి.ఎస్ రాణి, వైసీపీ సీనియర్ నాయకులు సేనాపతి రాము, గంధం శివ, వైద్య సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రూ.4 కోట్లలతో త్వరలో ప్రారంభానికి నోచుకోనున్న రైల్వే స్టేషన్ రోడ్డు పునరుద్ధరణ పనులు



**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** పట్టణ మున్సిపాలిటిలో ప్రధాన రహదారి కూడలి వైఎస్సార్ విగ్రహం వద్ద నుంచి రైల్వే స్టేషన్ వరకు ఉన్న ప్రస్తుత రోడ్డు, కాలువల పునరుద్ధరణలకు ప్రధాన రహదారి విస్తరణలో భాగంగా రూ.4కోట్లలతో చేపట్టనున్న అభివృద్ధి పనుల కొరకు బుధవారం నాడు వి.ఎమ్.ఆర్.డి.ఎ. నుంచి వచ్చిన కార్యనిర్వాహక, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్లు, స్థానిక మున్సిపల్ డి ఈ ఈ కె.వీరయ్య, టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీలక్ష్మి పలువురు మున్సిపల్ అధికారులు రైల్వే స్టేషన్ రోడ్డును పరిశీలించినట్లు మున్సిపల్ కమిషనర్ కె.కొండలరావు తెలిపారు.

## వృత్తి నైపుణ్య శిక్షణకు దరఖాస్తుల స్వీకరణ గడువు పొడిగింపు

**పాడేరు, (విశాఖ సమాచారమ్):** నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో గిరిజన నిరుద్యోగ యువత నుండి వృత్తి నైపుణ్య రంగాలలో తగిన శిక్షణ అందించడానికి దరఖాస్తులు స్వీకరణ గడువు ఈ నెల 10 వతేది వరకు పొడిగించామని ఐటిడిఏ పి ఓ వి. అభిషేక్ బుధవారం ఒక ప్రకటనలో తెలియజేసారు. వృత్తి నైపుణ్య శిక్షణ అందించడానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తున్నామన్నారు. పాడేరు ఐటిడిఏ పరిధిలోని 11 మండలాలకు చెందిన నిరుద్యోగ గిరిజన యువత సంబంధిత మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఈనెల 10 తేదీలోగా దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. టైలరింగ్, నిర్మాణ రంగం, పర్యాటక మరియు ఆతిథ్య రంగం, ప్లంబింగ్, ఫుడ్ ప్రాసెసింగ్, ఆటోమోటివ్, సెక్యూరిటీ గార్డు, తాపీ పనిలో ఆసక్తి మేరకు శిక్షణ అందిస్తారని చెప్పారు. 11 మండలాలకు చెందిన మారుమూల గ్రామాలకు చెందిన గిరిజన యువత దరఖాస్తు చేయాలని స్పష్టం చేసారు. అభ్యర్థి పూర్తి వివరాలు పేరు, తండ్రిపేరు, ఆధార్ నంబరు, మండలం, గ్రామం తెలియజేస్తూ ఎంపిడిఓ కార్యాలయంలో దరఖాస్తు చేయాలని కోరారు. గిరిజన నిరుద్యోగ యువత ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## యాస్పిరేషన్ బ్లాక్‌ఫెలో ఉద్యోగాలకు ఈనెల 7వ తేదీన ఇంటర్వ్యూలు

**పాడేరు, (విశాఖ సమాచారమ్):** నీతి ఆయోగ్ యాస్పిరేషన్ బ్లాక్ ఫెలో ఉద్యోగాల రాత పరీక్ష ఫలితాలను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ బుధవారం వెల్లడించారు. సెప్టెంబరు 30 తేదీన రాత పరీక్ష నిర్వహించడం జరిగిందన్నారు. ఈ నెల 7 వ తేదీన రంపచోడవరం ఐటిడి ఏ కార్యాలయంలో లో మౌఖిక పరీక్షలు నిర్వహిస్తామని ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్వ్యూకు ఎంపికైన అభ్యర్థుల జాబితాను జిల్లా కలెక్టర్ అధికారిక వెబ్‌సైట్‌లోనూ పొందుపర్చామని అన్నారు. సిపి ఓ కార్యాలయం నోటీస్ బోర్డులో జాబితాను ప్రదర్శించడం జరిగిందని పేర్కొన్నారు. అర్హత సాధించిన అభ్యర్థులకు వ్యక్తిగతంగా సమాచారం అందిస్తామన్నారు.

## 106 కేజీల గంజాయి పట్టివేత

**గాజువాక, (విశాఖ సమాచారమ్):** అగనంపూడి లక్కరాజుపాలెం వద్ద అక్రమంగా రవాణా చేస్తున్న 106 కేజీల గంజాయిని టాస్క్ ఫోర్స్ అధికారులు పట్టుకున్నారు. రెండు ద్విచక్ర వాహనాలు, ముగ్గురు ముద్దాయిలను దువ్వాడ పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు.

# జివిఎంసిని సందర్శించిన కర్ణాటక రాష్ట్ర దేవనగిరి కార్పోరేటర్ల బృందం




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మహా విశాఖ నగరపాలక సంస్థకు విచ్చేసిన కర్ణాటక రాష్ట్ర దేవనగిరి మున్సిపల్ కార్పొరేషన్ బృందానికి జివిఎంసి నందు చేపడుతున్న పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి బుధవారం జివిఎంసి సమావేశ మందిరంలో వివరించారు.

ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో మహా విశాఖ నగరపాలక సంస్థ పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు అమలు చేస్తుందని తెలిపారు. విశాఖ కార్పొరేషన్ పరిధిలో 24 లక్షల జనాభా, 680 స్క్వేర్ చదరపు అడుగుల విస్తీర్ణంలో 8 జోన్లుగా, 98 వార్డులుగా విస్తరించి ఉందని దేవనగిరి కార్పొరేషన్ బృందానికి తెలిపారు. పరిపాలన సౌలభ్యం కొరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సచివాలయ వ్యవస్థను, వాలంటీర్ల వ్యవస్థను స్థాపించిందని, జివిఎంసి పరిధిలో ప్రతి 1000 కుటుంబాలకు ఒక సచివాలయం ఉందన్నారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రతి 50 కుటుంబాలకు ఒక వాలంటీరు పనిచేస్తున్నారని తెలిపారు. జివిఎంసిలో ఇంజనీరింగ్ విభాగం, ప్రజా ఆరోగ్యపు విభాగం, రెవిన్యూ, యుసిడి, పట్టణ ప్రణాళిక విభాగాలతో పాటు ఇతర శాఖలు ముఖ్యంగా పనిచేస్తున్నాయని తెలిపారు. గత ఏడాది స్వచ్ఛ సర్వేక్షన్ లో విశాఖ 4వ స్థానం సాధించిందని, పర్యావరణ హిత నగరంగా విశాఖను అభివృద్ధి పరుచుటకు ఎకో వైజాగ్ కార్యక్రమాన్ని జివిఎంసి ప్రవేశ పెట్టిందన్నారు. అలాగే నగర సుందరీకరణకు అనేక చర్యలు చేపట్టామని బస్సు బే లు, మోడరన్ టాయిలెట్స్, సింగల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం, ట్రాఫిక్ నియంత్రణకు కూడళ్ళు అభివృద్ధి, సమృద్ధిగా తాగునీరు, త్రిబుల్ ఆర్ సెంటర్ల ద్వారా రీసైక్లింగ్ పద్ధతిలో ఉపయోగించిన పాత వస్తువులను ఉపయోగించి మరల పునర్వినియోగం లోనికి తేవడం, బయో మైనింగ్ ప్లాంట్, స్పోర్ట్స్ హెరినా, ఆక్వా స్పోర్ట్స్ లాంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణకు మొదటి ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు విశాఖ నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు.

ప్రజలకు 24/7 తాగునీరు అందించేందుకు తాగునీటి ప్రాజెక్టుల వివరాలను జివిఎంసి పర్యవేక్షక ఇంజనీరు కె.వి.ఎన్.రవి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా దేవనగిరి కార్పొరేటర్ల బృందానికి తెలియజేశారు.

అనంతరం కర్ణాటక రాష్ట్ర దేవనగిరి మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బి.హెచ్. వినాయక్ మాట్లాడుతూ విశాఖ నగరం ఎంతో పరిశుభ్రతతో సుందరంగా కనిపిస్తుందన్నారు. ఇక్కడ అమలు చేస్తున్న ప్రాజెక్టులు ఎంతో ఆకట్టుకునేలా ఉన్నాయని, ఇదే తరహాలో దేవనగిరి మున్సిపల్ కార్పొరేషన్ లో అమలు చేసేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు.

అనంతరం దేవనగిరి మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్, కౌన్సిల్ సభ్యులకు విశాఖ నగర మేయర్ జ్ఞాపికలను శాలువాలతో సత్కరించారు.

ఈ కార్యక్రమంలో జివిఎంసి డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, వైయస్సార్ పార్టీ ఫోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, దేవనగిరి మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ యశోద, స్టాండింగ్ కమిటీ చైర్మన్లు అబ్దుల్ రషీద్, మీనాక్షి జగదీష్, ఇతర కార్పొరేటర్ల బృందం, జివిఎంసి కార్యదర్శి నల్లనయ్య, డిసి(ఆర్) ఫణిరామ్, కార్యనిర్వహక ఇంజనీరు ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

# మాట నిలబెట్టుకున్న మోదీ

### పసుపు బోర్డు పనులు ప్రారంభం

**విజయవాడ, (పీఐబీ):** భారత ప్రభుత్వం ఈ రోజు జాతీయ పసుపు బోర్డు రాజ్యాంగాన్ని నోటిఫై చేసింది. జాతీయ పసుపు బోర్డు దేశంలో పసుపు మరియు పసుపు ఉత్పత్తుల అభివృద్ధి మరియు పెరుగుదలపై దృష్టి పెడుతోంది.

జాతీయ పసుపు బోర్డు పసుపు సంబంధిత విషయాలకు నాయకత్వాన్ని వహిస్తుంది. అలాగే పసుపు సంబంధిత ఉత్పత్తుల వాడకం పెరిగేలా ప్రయత్నాలను మరింత పెంచు తుంది. పసుపు రంగం అభివృద్ధి మరియు వృద్ధిలో సుగంధ ద్రవ్యాల బోర్డు మరియు ఇతర ప్రభుత్వ సంస్థలతో మరింత సమన్వ యాన్ని ఇది మరింత సులభతరం చేస్తుంది.

పసుపు యొక్క ఆరోగ్యం మరియు సంరక్షణ ప్రయోజనాలపై ప్రపంచవ్యాప్తంగా గణనీయమైన సంభావ్యత మరియు ఆసక్తి దీనికి ఉంది, ఇది అవగాహన మరియు వినియోగాన్ని మరింత పెంచడానికి, ఎగుమతులను పెంచడానికి అంతర్జాతీయం గా కొత్త మార్కెట్లను అభివృద్ధి చేయడానికి, కొత్త ఉత్పత్తులలో పరిశోధన మరియు అభివృద్ధిని ప్రోత్సహించడానికి మరియు మన సంప్రదాయాలను మరింత అభివృద్ధి చేయడానికి ఈ బోర్డు బాగా ఉపయోగ పడుతుంది. విలువ ఆధారిత పసుపు ఉత్పత్తులకు సంబంధించిన పరిజ్ఞానం దీని ద్వారా అందరికీ తెలిసేలా చేస్తారు. అలాగే విలువ జోడింపు నుండి ఎక్కువ ప్రయోజనాలను పొందడం కోసం పసుపు పెంపకందారులు సామర్థ్యం పెంపుదల మరియు నైపుణ్యాభివృద్ధిపై ఇది ప్రత్యేకంగా దృష్టి సారిస్తుంది. బోర్డు నాణ్యత మరియు ఆహార భద్రతా ప్రమాణాలను మరియు అటువంటి ప్రమాణాలకు కట్టుబడి ఉండడా న్ని కూడా ప్రోత్సహిస్తుంది. మానవాళికి పసుపు యొక్క పూర్తి సామర్థ్యాన్ని మరింత రక్షించడానికి మరియు ఉపయోగ కరంగా ఉపయోగించుకోవడానికి బోర్డు చర్యలు తీసుకుంటుంది.

బోర్డ్ యొక్క కార్యకలాపాలు పసుపు పెంపకందారుల యొక్క శ్రేయస్సుకు మరింత దోహదపడతాయి. ఈ రంగం పై వారి దృష్టి మరియు అంకితమైన శ్రద్ధ మరియు పొలాలకు దగ్గరగా ఉన్న పెద్ద విలువ జోడింపు. ఇది సాగుదారులకు వారి ఉత్పత్తులకు మెరుగైన సాక్షాత్కారాన్ని అందిస్తుంది. పరిశోధన, మార్కెట్ అభివృద్ధి, పెరుగుతున్న వినియోగం మరియు విలువ జోడింపులో బోర్డ్ యొక్క కార్యకలాపాలు కూడా మన పెండుకందారులు. మరియు ప్రాసెసర్లు అధిక-నాణ్యత పసుపు మరియు పసుపు ఉత్పత్తుల ఎగుమతిదారులుగా ప్రపంచ బిబిమార్కెట్లలో తమ అగ్రస్థానాన్ని కొనసాగించేలా చేస్తాయి.

ప్రభుత్వం నియమితం అయ్యే వైర్పర్సన్, ఆయుష్ మంత్రిత్వ శాఖ నుండి సభ్యులు, కేంద్ర ప్రభుత్వ ఔషధాలు, వ్యవసాయం & రైతుల సంక్షేమం, వాణిజ్యం & పరిశ్రమల శాఖలు, మూడు రాష్ట్రాల నుండి సీనియర్ రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులు (రొటేషన్ ప్రాతిపదికన) ఈ బోర్డులో సభ్యులుగా ఉంటారు. పరిశోధనలో నిమగ్నమైన జాతీయ/ రాష్ట్ర సంస్థలను ఎంపిక చేసుకోవాలి. పసుపు రైతులు మరియు ఎగుమతిదారుల ప్రతినిధులు మరియు వాణిజ్య శాఖచే నియమితమయ్యే కార్యదర్శిని కలిగి ఉంటారు.

భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద పసుపు ఉత్పత్తిదారు. అంతేకాదు.. వినియోగంలోనూ ప్రథమ వినియోగదారు మరియు ఎగుమతిదారు కూడా. 2022-23 సంవత్సరంలో, 11.61 లక్షల టన్నుల (ప్రపంచ పసుపు ఉత్పత్తిలో 75% ఉత్పత్తి) దేశంలో 3.24 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో పసుపు సాగు చేయడం జరిగింది. భారతదేశంలో 10 కంటే ఎక్కువ రకాల పసుపు రకాలను పండిస్తారు. ముఖ్యంగా దీనిని మన దేశంలోని 20 రాష్ట్రాలలో పండిస్తారు. పసుపును ఎక్కువగా ఉత్పత్తి చేసే రాష్ట్రాలు మహారాష్ట్ర, తెలంగాణ, కర్ణాటక మరియు తమిళనాడు.

ప్రపంచ వాణిజ్యం పరంగా పసుపులో భారతదేశం 62% కంటే ఎక్కువ వాటాను కలిగి ఉంది. 2022-23 సమయంలో, 207.45 మిలియన్ USD విలువ చేసే 1.534 లక్షల టన్నుల పసుపు మరియు పసుపు ఉత్పత్తులను 380 కంటే -ఎక్కువ ఎగుమతిదారులు ఎగుమతి చేశారు. బంగ్లాదేశ్, UAE, USA మరియు మలేషియా భారతీయ పసుపుకు ప్రముఖ ఎగుమతి మార్కెట్లు, బోర్డ్ యొక్క కేంద్రీకృత కార్యకలాపాలతో, ఈ పసుపు ఎగుమతులు 2030 నాటికి USD 1 బిలియన్‌కు చేరుకుంటాయని అంచనా వేస్తున్నారు.

# ఆరోగ్య ఆంధ్రప్రదేశ్- జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యం



**పాడేరు/డుంబ్రిగుడ, (విశాఖ సమాచారమ్):** రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్ దిశగా నడిపించటానికి ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయమే జగనన్న ఆరోగ్య సురక్ష అని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖా మాత్యులు విడదల రజని పేర్కొన్నారు. అరకు నియోజకవర్గం డుంబ్రిగుడ మండలం కిల్లోగూడ గిరిజన సంక్షేమ పాటశాల ఆవరణలో ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష ప్రత్యేక వైద్య శిభిరంను జ్యోతి ప్రజ్వలన చేసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ, నాణ్యమైన, మెరుగైన వైద్యాన్ని ప్రతి ఇంటికీ అందించాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి దేశంలో ఎక్కడా లేని విధంగా గొప్ప నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. ఇందులో భాగంగా ప్రతి ఇంతినీ జల్లెడ పట్టి దీర్ఘ కాలిక రోగులను గుర్తించి వారికి అవసరమైన పరీక్షలు చేసి చికిత్స అందించటం జరుగుతోందని, వారికి అవసరమైతే కార్పోరేట్ ఆసుపత్రులకు రిఫర్ చేసి ఉచిత చికిత్సలు అందించటం జరుగుతుందని వివరించారు. అంటే కాకుండా నిత్యం వారిని ట్రాక్ చేయడం ద్వారా వారి ఆరోగ్య పరిస్థితి మెరుగుపడేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఈ వైద్య శిభిరానికి 6200 ఇళ్ళను సందర్శించి 6200 మందికి పరీక్షలు నిర్వహించి 2450 మందికి స్క్రీనింగ్ చేయటం జరిగిందని, అందులో 440 మందికి చికిత్సలు అందించటం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా 297 క్యాంపులు జరుగుతాయని, 211 మంది ప్రత్యేక వైద్య నిపుణులు సేవలన్దిస్తారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 10,574 వైద్య శిభిరాలు ఏర్పాటుకు నిర్ణయించగా ఈ మూడు రోజుల్లో 1237 వైద్య శిభిరాలు నిర్వహించి సుమారు 12 వేల మందికి మెరుగైన వైద్యం కోసం రిఫర్ చేయటం జరిగిందని తద్వారా ప్రభుత్వం వైద్యానికి ఎంత ప్రాధాన్యత ఇస్తుందో తెలుస్తుందని వెల్లడించారు. అంటే కాకుండా విశాఖపట్నం కే.జి.హెచ్ అభివృద్ధితో పాటు అక్కడ ఉన్న ట్రైబల్ సెల్ ను కూడా బలోపేతం చేయడం జరిగిందని, పాడేరు మెడికల్ కళాశాలను రూ.500 కోట్లతో నిర్మాణం పనులు షరా వేగంగా జరుగుతున్నాయని, వచ్చే ఏడాది నుండి క్లాసులు ప్రారంభిస్తామని మంత్రి స్పష్టం చేసారు. అది పూర్తయితే రిఫరల్‌కు కెజిహెచ్‌కు వెళ్ళే అవసరం ఉండదని తెలిపారు.

కొత్త జిల్లాల ఏర్పాటులో భాగంగా గిరిజనులకోసం నూతంగా అల్లూరి సీతారామరాజు జిల్లా ఏర్పాటు చేయటం గొప్ప విషయమని, అందువల్ల ప్రతి విషయాన్ని సూక్ష్మ స్థాయిలో పరిశీలించి అభివృద్ధికి చర్యలు తీసుకునే అవకాశం ఉందన్నారు. మిషన్ కనెక్ట్ పాడేరు కింద 1700 గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే బాక్సైట్ రద్దు చేస్తూ జి.ఓ 97 విడుదల చేయటం జరిగిందని గుర్తు చేసారు. గిరిజనుల ఆరోగ్యానికి భారోశా కల్పిస్తూ ముఖమంత్రి అనేక చర్యలు తీసుకున్నారని, అందులో భాగంగా అల్లూరి జిల్లాకు 20 104 వాహనాలు, మరో 20 108 వాహనాలు కేటాయించటం జరిగిందని తెలిపారు. మాతా శిశు మరణాలు తగ్గించటానికి బర్త్ వెయిటింగ్ హాలులను ఏర్పాటు చేసారని, వీటిని గిరిజనులు సద్వినియోగం చేసుకోవాల్లని సూచించారు. అరకు శాసన సభ్యులు చెట్టి ఫాల్గుణ విజ్ఞప్తి మేరకు ప్రాంతీయ ఆసుపత్రిలో త్వరలోనే బ్లడ్ బ్యాంక్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. అదేవిధంగా ఇక్కడి స్థానిక బాష తెలిసినవారు వైద్యులతో మాట్లిడితే మరింత మెరుగైన సేవలు అందుతాయని ఎంఎల్ఏ చేసిన విజ్ఞప్తి మేరకు అటువంటి సమస్య లేకుండా చూస్తామని, అవసరమైతే స్థానిక బాషలో శిక్షణ ఇస్తామని మంత్రి పేర్కొన్నారు.

కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ జే. నివాస్ మాట్లాడుతూ, గ్రామాలు, పట్టణాలలో అందుతున్న వైద్యానికి సమానమైన వైద్యం గిరి ప్రాంతాలలో కూడా అందాలన్న సంకల్పంతో ఏడు రకాల ప్రత్యేక వైద్య నిపుణులతో వైద్య శిభిరాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ పరీక్షలు చేయించు కోవటానికి ముందుకు రావాలని, డాక్టర్ల సలహాలు, పాటించి ఆరోగ్యం మెరుగు పరచుకోవాలని పిలుపు నిచ్చారు.

ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి గిరిజనులకు ఉపయోగపడే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి తీసుకున్న గొప్ప సంస్కరణే జగనన్న ఆరోగ్య సురక్ష అని చెప్పారు. ఇప్పటివరకు 34500 మందికి పరీక్షలు నిర్వహించి ఐదు వేల మందిని రిఫరల్ ఆసుపత్రులకు పంపించటం జరిగిందన్నారు. జిల్లాలోని ప్రతి మారు మూల ప్రాంతం నుండి కనీసం 2.50 లక్షల మందికి వైద్య శిభిరాల ద్వారా సేవలు అందించటానికి కృషి చేస్తున్నామన్నారు.

జిల్లా పరిషత్ చైర్పర్సన్ జే.సుబద్ర మాట్లాడుతూ ముఖ్యమంత్రి గొప్ప ఆలోచనతో ముందస్తు వైద్య పరీక్షలు నిర్వహించి సకాలంలో సరైన మందులు అందించి ప్రజలను



సురక్షితంగా ఉంచటంతో పాటు వారి ఆరోగ్యానికి భారోష కల్పించటం సంతోషకరమన్నారు.

స్థానిక అరకు శాసన సభ్యులు చెట్టి ఫాల్గుణ మాట్లాడుతూ, విద్య, వైద్య, ఆరోగ్యం, రవాణా, కమ్యునికేషన్ రంగాలకు అగ్ర తాంభూలమిస్తూ ముఖ్యమంత్రి గిరిజనుల పట్ల ప్రత్యేక ఆదరణ కూరిపిస్తున్నారని చెప్పారు. ఆరోగ్య సమస్యలపై జల్లెడ పట్టి ఈ శిభిరానికి 1250 మందిని గుర్తించటం జరిగిందన్నారు. ఆరోగ్యంగా ఉంటే అన్ని పథకాలు పొందవచ్చని, అటువంటి ఆరోగ్యాన్ని ఉచితంగా అందించటానికి ముఖ్యమంత్రి చేస్తున్న ప్రయత్నానికి అందరం అండగా ఉండాలన్నారు. రూ.908 కోట్లతో నాడు- నేడు కింద ఆసుపత్రులు అభివృద్ధి చేయటం జరిగిందని, రూ.650 కోట్లతో 317 రోడ్లను మారుమూల ప్రాంతాలకు కూడా నిర్మించటం జరిగిందని వివరించారు.

పాడేరు శాసన సభ్యులు కే. భాగ్యలక్ష్మి మాట్లాడుతూ, గిరిజన ప్రాంతాలలో అవగాహనా లోపంతో అధిక మరణాలు సంభవిస్తున్నాయని, వైఎస్ఆర్ కాలంలో హెల్త్ ఎమర్జెన్సీ కూడా పెట్టారని గుర్తు చేసారు. ఆ నేపథ్యంలోనే ప్రస్తుత ముఖ్యమంత్రి రూ. 500 కోట్లతో మెడికల్ కాలేజి మంజూరు చేసారని, ఆరోగ్య కేంద్రలను ఉన్నతీకరించారని, పూర్తీ స్థాయి ప్రత్యేక వైద్యులను కేటాయించారని తెలిపారు. గిరిజనుల రక్త హీనతపై ప్రత్యేక ద్రుష్టి సారించి మాతా శిశు మరణాలకు చర్యలు తీసుకోవటంలో భాగ0గా సంపూర్ణ పోషణ ప్లస్ అందిస్తున్నామని పేర్కొన్నారు. గతంలో జరిగే దురద్రుష్ట సంఘటనలు పునరావృతం కాకుండా అన్ని చర్యలు తీసుకోవటంతో పాటు ఆరోగ్య ఆంద్ర ప్రదేశ్ దిశగా అడుగులు వేస్తున్నామని వివరించారు.

కార్యక్రమంలో భాగంగా వైద్య శిభిరంలో అందిస్తున్న అన్ని సేవలను మంత్రి పరిశీలించారు. జగననన్న ఆరోగ్య సురక్ష కిట్లను పంపిణీ చేసారు. అంగన్వాడి ఆద్వర్యంలో నిర్వహించిన సాముహిక సీమంతం కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమాలలో రాష్ట్ర వైద్య విద్య సంచాలకులు రామిరెడ్డి, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా.హేమలత, డిఎంహెచ్ఓ డా. సి. జమాల్ బాష, ఎఎస్పీ ధీరజ్, మెడికల్ బోర్డు సభ్యులు డా.టి. నరసింగ రావు, స్థానిక సర్పంచ్ శారదా దేవి, పలువురు ఎంపిపిలు, ఎంపిటిసిలు, జెడ్ పిటిసిలు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణ ప్రక్రియను ఉపాధ్యాయులకే అప్పగించండి - సీఎఫ్‌డీ

**అమరావతి, (ఆర్ఎన్ఐ):** ఆంధ్రప్రదేశలో ఓటర్ల జాబితాలో అక్రమాలు జరిగాయంటూ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి (సీఈవో) సిటిజన్స్ ఫర్ డెమొక్రసీ (సీఎఫ్‌డీ) ఫిర్యాదు చేసింది.

ఈ మేరకు సీఎఫ్‌డీ కార్యదర్శి నిమ్మగడ్డ రమేశ్ కుమార్ సీఈవోకు వినతిపత్రం సమర్పించారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను అధ్యాపకులకు ఇవ్వాలని కోరారు. ఈ ప్రక్రియను గ్రామ, వార్డు, సచివాలయ సిబ్బంది చేపట్టారని సీఈవో దృష్టికి తీసుకెళ్లారు. సిబ్బందికి అనుభవలేమి, బూత్ లెవెల్ అధికారుల అనుభవ రాహిత్యంతో జాబితాలో తప్పులు దొర్లుతున్నాయని స్పష్టం చేశారు. వారి తప్పిదాలతో ఓటర్లు రైట్ టు ఓట్



అంశాన్ని కోల్పోతున్నారని ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు.

ఓటర్ల జాబితాలో అక్రమాలు, భారీగా ఓట్ల తొలగింపు జరిగినట్లు తమ దృష్టికి వచ్చిందని సీఎఫ్‌డీ పేర్కొంది. ఒకే డోర్ నెంబర్‌పై వందలాది ఓట్ల నమోదు జరిగినట్లు తెలిసిందని ఆ వినతి పత్రంలో సి ఎఫ్ డి తెలిపింది. గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థపై ఇటీవల కాగ్ నుంచి కూడా అభ్యంతరాలు వచ్చినట్లు సీఈవో దృష్టికి తీసుకెళ్లింది. ఓటర్ల జాబితాలో గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది జోక్యాన్ని తప్పించాలని కోరింది. ఓటర్ల జాబితా ప్రక్షాళన కాకుండా ఎన్నికలు పారదర్శకంగా జరిగే అవకాశమే లేదని సీఎఫ్‌డీ పేర్కొంది.

గ్రామ, వార్డు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లపై రాజకీయ నేపథ్య ఆరోపణలు ఉన్నాయని, ఈ క్రమంలో వారిని ఎన్నికల ప్రక్రియ నుంచి దూరంగా ఉంచాలని కోరింది. ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో ఉపాధ్యాయులకు అపార అనుభవం ఉన్నద ని కనుక ఈ జాబితా సవరణ ను అనుభవంగల టీచర్లకు అప్పగించి, అలాగే ఎన్నికల ప్రక్రియను కూడా అప్పగించాలని సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ ఆ వినతి పత్రంలో కోరింది.

# కొండకర్ల ఆవ వద్ద బోటింగ్ జెట్టిని ప్రారంభించిన ఎంపీ సత్యవతి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా, అచ్యుతాపురం మండలం, కొండకర్ల ఆవ వద్ద 20 లక్షల రూపాయలు వి ఎం ఆర్ డి ఏ నిధులతో నిర్మించిన బోటింగ్ జెట్టి, పునర్నిమించిన పార్కును అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బి. వి. సత్యవతి బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో పాల్గొన్న యలమంచిలి నియోజకవర్గ శాసనసభ్యులు యు వి రమణ మూర్తి రాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీ సత్యవతి మాట్లాడుతూ కొండకర్ల ఆవ అనకాపల్లి జిల్లాకే పర్యాటకులకు ఆహ్లాదాన్ని అందించే పర్యాటక కేంద్రం అని అన్నారు. ఇటువంటి ఆవను సందర్శించడానికి వచ్చే పర్యాటలకు సరైన సదుపాయం లేక గతంలో ఇబ్బంది పడ్డారన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సహాయ సహకారాలతో, శాసనసభ్యులు రమణమూర్తి రాజు సూచనలతో కొండకర్ల ఆవను పర్యాటకులకు వీలుగా ఉండేందుకు జెట్టి నిర్మాణం చేపట్టమన్నారు. పిల్లల ఆహ్లాదము కొరకు పార్కుని పునః నిర్మించడము జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి వైస్సార్సీపి పార్టీ గ్రీవెన్స్ అధ్యక్షులు డాక్టర్ కె విష్ణుమూర్తి, మాజీ డీసీసీబీ చైర్మన్ సుకుమార్ వర్మ, జడ్పీటీసీ లాలం రామ్ బాబు, గ్రామ సర్పంచ్, జీఎంఆర్ డి ఎ సి ఈ శివ ప్రసాద్, జె ఈ భవాని శంకర్, ఈ ఈ తాతాజీ, డి ఈ జె సి పి సింగ్, రవిశంకర్, అచ్యుతాపురం మండల ఎంపీపీలు, సర్పంచ్‌లు, ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విభిన్న ప్రతిభావంతులకు 14న ఉపకరణాల పంపిణీ



**విజయనగరం:** కేంద్ర ప్రభుత్వ పథకం కింద జిల్లాలోని 7 అసెంబ్లీ నియోజక వర్గాల పరిధిలో నిర్వహించిన ప్రత్యేక శిబిరాల ద్వారా విభిన్న ప్రతిభావంతుల అవసరాలను గతంలో గుర్తించడం జరిగిందని, ఆ శిబిరాల్లో గుర్తించిన మేరకు ఈనెల 14వ తేదీన వారికి ఉపకరణాలు పంపిణీ చేసే ఏర్పాట్లు చేస్తున్నట్టు జిల్లాపరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు వెల్లడించారు.

నగరంలోని రాజీవ్ క్రీడామైదానంలో ఈ కార్యక్రమం నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు చేస్తుందన్నారు. పార్లమెంటు సభ్యులు బెల్లాన చంద్రశేఖర్ చొరవతో మన రాష్ట్రంలోనే తొలిసారిగా ఈ క్యాంపులు నిర్వహించు కోవడం జరిగిందని, ఈ క్యాంపులు విభిన్న ప్రతిభావంతులకు ఎంతగానో ఉపయోగపడ్డాయన్నారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం జరిగిన జెడ్పీ సర్వసభ్య సమావేశంలో ఈ మేరకు వెల్లడించారు.

జిల్లాలో నిర్వహించిన 7 ప్రత్యేక క్యాంపుల ద్వారా 2,431 మంది విభిన్నప్రతిభావంతులకు రూ.3.22 కోట్ల విలువైన ఉపకరణాలు పంపిణీ చేయనున్నట్టు ఎం.పి. బెల్లాన చంద్ర శేఖర్ చెప్పారు. కేంద్ర మంత్రి నారాయణ స్వామి ఈ కార్యక్రమానికి హాజరు కానున్నట్టు ఎం.పి. తెలిపారు.

# ప్రమాదానికి పర్యాయ పదంగా ఉటగేడ్డ సినిమా హాల్ జంక్షన్ రోడ్డు



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా మండల కేంద్రమైన పరవాడ సినిమా హాల్, ఉట గేడ్డ కూడలి గాజువాక - ఎలమంచిలి ప్రధాన రహదారి అయినా, భారీగా గుంతల మయం కావడంతో ప్రమాదాలకి నిల యంగా మారిందని స్థానికులు, ప్రయాణికులు వాపోతున్నారు. రాత్రుళ్ళు ఈ రహదారి గుండా కొత్త వారు ఎవరైనా ప్రయాణం చేయవలసి వస్తే ఈ గుం తల్లో పడి ప్రమాదాలకు గురై క్షతగా త్రులు అవుతున్నారు. భారీ వర్షం పడితే ఇక చెప్పనవసరం లేదు. చెరువుల తలపించే విధంగా ఈ గుంతల్లో నీరు చేరటంతో ప్రయాణికులు నానా అగ చాట్లు పడుతున్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో అప్పటి ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి తనయుడు ప్రస్తుత టిడిపి రాష్ట్ర కార్యదర్శి అయిన బండారు అప్పలనాయుడు వీటిపై ప్రత్యేక శ్రద్ధ వహించి దగ్గరుండి ఈ గుంతలను పూడ్చి వేయించారు. కానీ నేటి వైకాపా ప్రభుత్వం ఎమ్మెల్యే, మండల నాయకులు పదేపదే ఇదే రోడ్డు మార్గమున వారి పార్టీ అభివృద్ధి పనులకు గ్రామాలకు వెళుతున్నా ఈ రోడ్డుకు శాశ్వత పరిష్కారం చూపించాల నే ఆలోచన లేకపోవడం దుర్మార్గమని ప్రజలు అంటున్నారు. వైకాపా ప్రభుత్వంలో అభివృద్ధికి ప్రథమ స్థానం అని గొప్పలు చెప్పుకుంటున్న నాయకులకు ఈ రహదారి గుంతలు కనపడటం లేదా అని ప్రయాణికులు, ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

# ప్రతి పేదవాడికి మెరుగైన ఆరోగ్యం దిశగా సీఎం జగన్ పరిపాలన



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాల ద్వారా వందలాది మంది రోగులకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేస్తున్నామని ఉపముఖ్యమంత్రి తెలిపారు. మందులు, బిపి, షుగర్, రక్త పరీక్షల శిబిరాలతో పాటు టోకెన్ జారీ శిబిరాలను సందర్శించి అక్కడ అందిస్తున్న సేవలపై ఆరా తీశారు. అనంతరం రోగులకు కేస్ షీట్ తో పాటు మందులను పంపిణీ ఏ విధంగా చేస్తారో, పల్లెల్లో కార్పొరేట్ వైద్య సేవలపై రోగులకు అర్థవంతంగా వివరించారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పోషకాహారుల స్టాల్ సందర్శించారు. జిల్లాలోని మాడుగుల, చీడికాడ మండలల్లో జగనన్న ఆరోగ్య సురక్ష కేంద్రాలను డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు, జిల్లా కలెక్టర్ రవి సుభాష్ పఠాన్ శెట్టి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి తలుపు తట్టి పింఛను సంక్షేమ పథకాలు ఏ విధంగా అందిస్తున్నామో అదేవిధంగా వైద్య సేవలు అందిస్తున్న సీఎం జగన్ ఆలోచన గొప్పతనాన్ని అభినందించారు. వందల రకాల మందులు, ఏడు రకాల ల్యాబ్ పరీక్షలు ఉచితంగా చేయిస్తున్నామని వైద్య సేవలు పొందిన వారికి అవసరమైతే పెద్ద ఆసుపత్రులకు లేదా ఆరోగ్య శ్రీ లో కార్పొరేట్ ఆసుపత్రికి తరలించి వైద్యశాల అందిస్తున్నామని వైద్య అధికారులు తెలిపారు. అనంతరం కంటి పరీక్షలు తదుపరి కళ్లజోళ్లను పంపిణీ చేశారు. స్థానిక ప్రజా ప్రతినిధులు వైద్యాధికారులు, మండల అధికారులు పాల్గొన్నారు.

# టీడీపీ నిరసన దీక్షలో జనసేన వీర మహిళల సంఘీభావం





**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వర్యులు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుని అక్రమంగా అరెస్టు చేసినందుకు నిరసనగా ఎలమంచిలి నియోజకవర్గం అచ్యుతాపురం మండల కేంద్రంలో బుధవారం మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పల చలపతిరావు, నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రగడ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ మహిళలతో నిర్వహించిన నిరాహార దీక్షలో జనసేన పార్టీ వీర మహిళలు పాల్గొని సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా నిరాహార దీక్షలో పాల్గొన్న జనసేన పార్టీ మహిళా నాయకురాలు మోటూరు శ్రీవేణి మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి తాను ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు ఈ రాష్ట్ర పోలీసులపై గాని సిఐడి పై గాని నాకు నమ్మకం లేదని ఈ సంస్థలన్నీ కూడా ముఖ్యమంత్రి కనుసన్నల్లోనే పనిచేస్తాయి కనుక వారి కేసులలో సిబిఐ ఎంక్వయిరీ కావాలని ఆయన డిమాండ్ చేశారని దీన్ని బట్టి నేడు మాజీ ముఖ్యమంత్రి వర్యులు చంద్రబాబు నాయుడు అరెస్టును కూడా రాజకీయ కక్ష గానే భావిస్తున్నామన్నారు.

చంద్రబాబు నాయుడు కుటుంబంలో మహిళలను ఇటు పవన్ కళ్యాణ్ కుటుంబంలో మహిళలను పలువురు కించపరిచినప్పుడు కూడా మహిళా కమీషన్ స్పందించి ఉంటే బాగుండునన్నారు. ప్రధాన సమస్యగా అనకాపల్లి నుండి అచ్చుతాపురం రోడ్డు అనేక గుంతలతో నిండిపోయి నిత్యం కంపెనీలకు,వివిధ పనులపై వచ్చే అనేక మంది ఉద్యోగులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని దానితో పాటుగా అచ్చుతాపురం మండల కేంద్రంలో మరుగుదొడ్లు, సైడ్ కాలువలు లేక మురుగు నీరు రోడ్డుపై పారడం, అచ్యుతాపురం కూడలిలో బస్ స్టాప్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం రానున్న ఎన్నికల్లో టీడీపీ-జనసేన ఉమ్మడి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లాలం భవాని భాస్కర్, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆదారి మంజు, టీడీపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.

Sugar Free
Fitearly
నడివయస్కులకు దివ్య శక్తి
ఫిట్ ఎర్లీ
थकावट से सत्वर उपसमन
फिट एर्ली
వివిధ వృత్తి, ఉద్యోగాలలో అలసటకు లోనై నీరసించి పోతున్నారా?
మందులు మింగలేక, చక్కెరతో కూడిన
ఎనర్జీ బూస్టర్లు సేవించలేకపోతున్నారా?
దిగులు చెందకండి.
"ఫిట్ ఎర్లీ" మిమ్మల్ని నిరంతరం
శక్తివంతం గాను, ఉత్సాహవంతంగాను ఉంచుతుంది.
సోయప్రోటీన్,
వే ప్రోటీన్,
బ్రాహ్మి,
హరితకి,
సీ భక్తారన్,
శొంఠి,
తులసి,
అశ్వగంధ
తదితర హిమాలయముల నుండి సేకరించిన విశిష్ట వన మూలిక సమ్మిళితమైన "ఫిట్ ఎర్లీ" విశిష్టానుభవం గల పరిశోధకులచే రూపొందించబడింది. అంతేకాక ప్రఖ్యాత వైద్యరంగ పరిశోధన శాలలో అన్ని విధములుగా పరీక్షించబడి సంతృప్తి కంమైన ఫలితాలను ప్రకటించు కోబడిన ఉపాహారం

ఆంధ్రప్రదేశ్‌లో డీలర్‌షిప్ వివరాలకు సంప్రదించండి
ఎస్.వీరభద్రరావు : సెల్: 8247526179
ఈ-మెయిల్: surampudi43@gmail.com
HERBINDO LABS PRIVATE LIMITED
HEALTH AND HAPPINESS
Compli
HERBINDO LABS PVT LTD.
2-2-642/1/1/1A, Sadguru Krupa,
Street No 16,
Amberpet, Hyderabad - 500013,
Telangana, India
E-Mail: herbindolabs@gmail.com
Mob: +91 9704885252
GSTN: 36AAECH6684G1ZA
CIN: U24100TG2018PTC127052

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Simhachalam : Cell: 96660 15921, Pardwada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999, Vsp City : 8885687610, VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776, Yelamanchili : 9441356676